జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 29 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 82 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 29:13:24 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 28:09:21 వరకు కరణంతైతిల - 16:49:06 వరకు, గర - 29:13:24 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 27:14:28 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

**కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం**

న్యూఢిల్లీ,మే28(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు

మిగతా1 2లో..

## అంతరిక్ష రంగంలో హైదరాబాద్ సత్తా..

**పునర్వియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ పరీక్షను విజయవంతం**

**అబ్యోమ్ స్పేస్‌టెక్, స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన**

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధన రంగంలో హైదరాబాద్


మిగతా 2లో..

# హర్మ్యూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

- చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం
- అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి
- ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

మాస్కో,మే28(ప్రజాజ్యోతి): ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మ్యూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మ్యూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే

మిగతా 12లో..



# సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

- పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం
- కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోడీ సమీక్ష

న్యూఢిల్లీ,మే28(ప్రజాజ్యోతి): అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ

మిగతా 12లో..



**కర్ణాటకలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోయాయి. గత కొంతకాలంగా ఊగిసలాడుతున్న నాయకత్వ మార్పు ఎట్టకేలకు ఖరారైంది. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. దీంతో మూడేళ్ల సిద్ధరామయ్య ప్రభుత్వానికి తెరపడగా.. కొత్త ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. శుక్రవారం సీఎల్పీ భేటీ జరగనుంది. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్‌ను ఎన్నుకోనున్నారు. ఇవాళ సాయంత్రం సిద్ధరామయ్య ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో సోనియా, రాహుల్ గాంధీలను కలవనున్నారు. గురువారం ఉదయం బెంగళూరులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. క్యాబినెట్ సహచరులతో సిద్ధరామయ్య ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కాస్తా ఆయన వీడ్కోలు సమావేశంగా మారిపోయింది. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తాను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో కాబోయే సీఎం డీకే శివకుమార్‌తో పాటు మంత్రులందరూ పాల్గొన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి, రాష్ట్ర పగ్గాలను డీకే శివకుమార్‌కు అప్పగించాలని కాంగ్రెస్ హైకమాండ్ తనను కోరినట్లు సిద్ధరామయ్య భావోద్వేగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్.. సిద్ధరామయ్యను హత్తుకుని, ఆయన పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకోవడం గమనార్హం.**

## ఎట్టకేలకు సిద్ధరామయ్య
# రాజీనామా

- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



బెంగళూరు,మే28(ప్రజాజ్యోతి): కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం

మిగతా 2లో..

## తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత
# ఎన్టీఆర్

**హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు భారీగా వచ్చారు.**

మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు

తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక

**కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!**

**విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ**

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి

మిగతా 2లో..



### ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు..

- అన్ని శాఖల లబ్ధిదారుల డేటా సమీకరణ
- పారదర్శక సేవలకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ )

మిగతా 2లో..

### ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవావల్‌పై కేటీఆర్ ప్రతిసవాల్**

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది.

మిగతా 2లో..




### ఎకరం రూ.237 కోట్లు..

**రాయదుర్గంలో రియల్ సంచలనం**

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ

మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీ దేశానికే
# తలమానికం

- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు

మిగతా 12లో..

## రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లు

పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే: అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,మే28(ప్రజాజ్యోతి): కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం

మిగతా 2లో..



# ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

**కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు**

**ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్**

హైదరాబాద్,మే28(ప్రజాజ్యోతి): తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు

మిగతా 2లో..



# సంపాదకీయం

## తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లట్టైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.

## రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

మొదటిపేజీ తరువాయి..



స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా



మొదటిపేజీ తరువాయి..

ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..


మొదటిపేజీ తరువాయి..

కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

## అంతరిక్ష రంగంలో హైదరాబాద్ సత్తా..

మొదటిపేజీ తరువాయి..

మరోసారి సత్తా చాటింది. నగరానికి చెందిన అబ్యోమ్ స్పేస్ టెక్ అండ్ డిఫెన్స్ స్టార్టప్, దేశంలోనే తొలి పూర్తి స్థాయి స్వదేశీ పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మే 27 బుధవారం నాడు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్‌పేటలో ఉన్న కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీ వద్ద ఈ పరీక్షలు జరిగాయి. సాధారణంగా రాకెట్ ఇంజిన్లను ఒకసారి వాడిన తర్వాత అవి పనికిరాకుండా



పోతాయి. కానీ, అబ్యోమ్ స్పేస్ టెక్ అభివృద్ధి చేసిన ఈ ఇంజిన్ మళ్లీ మళ్లీ వాడుకోవడానికి వీలుగా రూపొందించారు. ఈ స్టార్టప్ తన సొంత సాంకేతికతతో, ఎవరి సాయం లేకుండా ఫ్లైట్ రెడీ క్రయోజెనిక్ ఇంజిన్, హోప్ వీటీవీఎల్ పునర్వినియోగ రాకెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ మైలురాయిని అధిగమించింది. పునర్వినియోగ రాకెట్ల వల్ల అంతరిక్ష ప్రయోగాల వ్యయం భారీగా తగ్గుతుంది. ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్, డేటా సేకరణ వ్యవస్థలు ఇలా అన్నీ మన దేశంలోనే, అబ్యోమ్ శాస్త్రవేత్తల చేతుల్లోనే రూపొందాయి. విదేశీ సాంకేతికతపై ఆధారపడాల్సిన అవసరం తప్పింది. ఇది కేవలం పౌర అవసరాలకే కాకుండా రక్షణ రంగంలో కూడా వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తుంది. బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్‌లోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో ఈ స్టార్టప్ రూపుదిద్దుకుంది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో జైనల్ అబిదీన్ తెలిపిన వివరాల ప్రకారం ఇది కేవలం ఒక ఇంజిన్ పరీక్ష మాత్రమే కాదని, భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థ నిర్మాణానికి ఇది బలమైన పునాది అని అన్నారు.

## ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు..

మొదటిపేజీ తరువాయి..

రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

మొదటిపేజీ తరువాయి..

బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు.

## ఎకరం రూ.237 కోట్లు..

మొదటిపేజీ తరువాయి..

పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం



మొదటిపేజీ తరువాయి..

చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు.

అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక కొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 29.05.2026

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **ప్రజాసైన్యం పార్టీ** అధ్యక్షులు అయిన **శ్రీ వడ్డి శ్రీనివాస్‌రెడ్డి** గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో **(1) శ్రీ వడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అధ్యక్షులు (2) శ్రీ వడ్డి సాయికృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి (3) శ్రీమతి వడ్డి మంజులరెడ్డి** గారు కోశాధికారి ప్రధాన కార్యవర్గ సభ్యులు మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము, ప్రజాసైన్యం పార్టీ, ఫ్లాట్ నం. సి2, 2వ అంతస్తు, సుఖ్‌మణి అపార్ట్‌మెంట్స్, పి & టి కాలనీ, లక్డీకపూల్, హైదరాబాద్ తెలంగాణ -500004. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, డిటిసిపి భవనము, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రజాసైన్యం పార్టీను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

**సం/- అధ్యక్షుడు**
**ప్రజాసైన్యం పార్టీ**

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- హౌసింగ్ ఏఈ సర్పంచ్‌లతో కలిసి రావణ్ పల్లి లింబుగూడ, మెట్పల్లి గ్రామాల్లో సందర్శించి
- గిరిజన లబ్ధిదారులను మోటివేషన్ చేసిన సిర్పూర్ (టి) ఎంపీడీఓ సత్యనారాయణ





**మే 27, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని గిరిజన గ్రామ లను హౌసింగ్ ఏఈ, స్థానిక సర్పంచ్ తో కలిసి సందర్శించిన ఎంపీడీఓ సత్యనారాయణ,మండ ల కేంద్రంలోని రావన్పల్లి లింబుగూడ, మెట్పల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులతో కలిసి మాట్లా డుతూ. నిర్మాణ పనులను అతి త్వరలో పూర్తి చేయాలని మోటివేషన్ చేశారు.పని త్వరగా పూర్తి చేసినట్లయితే సకాలంలో మీ యొక్క ఖాతాలో నగ దు వస్తుందని సూచించా రు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పనుల్లో వేగవంతం చేయాలని త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంపీ డీఓ సత్యనారాయణ అన్నారు.

## బక్రీద్ పండుగ త్యాగం, సహనం, ఐక్యతకు ప్రతీక

- మంచిర్యాలలో ఈద్గా, దర్గా వద్ద ఘనంగా ప్రార్థనలు



**మంచిర్యాల, 28 మే (ప్రజా జ్యోతి) :** బక్రీద్ పర్వదినం సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని అండాలమ్మ కాలనీ ఈద్గా వద్ద అలాగే మంచిర్యాల బస్ స్టాండ్ సమీపంలోని కబ్రస్థాన్ దర్గా వద్ద పండుగ ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, ఇతర కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, సహనం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, శాంతి, సామరస్యాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించారు.

## బయటకు వెళ్లే వారు తరచూ నీరు తాగుతూ ఉండాలి

- జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్
- వడదెబ్బ, పొగాకు అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల, 28, మే (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ మరియు బెల్లంపల్లి చౌరస్తాలో వడదెబ్బ నివారణ చర్యలు, పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వేసవి తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అత్యవసర పరిస్థితులు ఉంటేనే బయటకు వెళ్లాలని, బయటకు వెళ్లే వారు తరచూ నీరు తాగుతూ ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ వెంట నీటి బాటిల్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు త్వరగా వడదెబ్బకు గురయ్యే అవకాశముందని తెలిపారు. అందువల్ల వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇళ్లలో ఉండే వృద్ధులు, బయట ఎండలో పనిచేసే కార్మికులు, పిల్లలు, పెద్దలు వేడి కారణంగా అలసటకు గురికాకుండా ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని, వివిధ రకాల వ్యాధులకు దారితీస్తుందని వివరించారు. బెల్లంపల్లి చౌరస్తాలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. వడదెబ్బ లక్షణాలైన తల తిరగడం, వికారము, తీవ్ర అలసట, తలనొప్పి, జ్వరం వంటి సమస్యలు కనిపించిన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని సూచించారు. తరచూ నీరు తాగుతూ ఉండాలని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి భారతి (ఆర్టీసీ సమన్వయకర్త), డిపి రావు భీమయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఎపిడిమాలజిస్ట్ శ్రీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ భరోసా" బస్సు యాత్ర

- వడ్లు కొనకుండా కేంద్రంపై నిందలా? : బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- కల్లాల దగ్గరికి వెళ్తే సీఎంకు రైతుల బాధ తెలుస్తది.. - బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- రైతులకు భరోసా ఇవ్వడానికే మేము యాత్ర చేస్తున్నాం...- రైతులకు భరోసా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది..







**మామడ మే 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ బీజేపీ శాసనసభా పక్ష బీజేఎల్పీ నేతగా మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అలస్యం, కరెంటు కోతలు, రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ, "రైతు గోస - బీజేపీ భరోసా" బస్సు యాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. రైతు గోస - బీజేపీ భరోసా యాత్రలో భాగంగా నిర్మల్ జిల్లాలోనీ మామడ, పొన్కల్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం వడ్ల కొనుగోలును గాలికి వదిలేసి కేంద్రాన్ని బద్నాం చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. 'రైతు గోస బీజేపీ భరోసా' యాత్ర గురువారం నిర్మల్ జిల్లాలోని కడెం,ఖానాపూర్, మామడ, పొన్కల్, సాన్, దిల్వార్పూర్, సారంగాపూర్ గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రల వద్ద రైతులతో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 80 శాతం వరకు ధాన్యం కొనుగోళ్లు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, ఆయన వడ్ల కల్లాలను వస్తే వాస్తవమేంటో తెలుస్తుందని అన్నారు.

తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడంలో గత బీఆర్ఎస్.. ఇప్పటి కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకే విధంగా ప్రవర్తిస్తున్నాయని బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఆరోపించారు. ధాన్యం కొనుగోలు, రవాణా ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొంటూ.. అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులు, రైతుల పొలాల్లో మక్కలు, వడ్ల రాశులు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా కొనుగోళ్లు జరిగేలావడ్ల కొనుగోళ్లకు అవసరమైన సంచులు, నిధులు, కమీషన్ అన్నీ కేంద్రమే అందిస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేశ్రెడ్డి, పవర్ రామారావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ నేతలు బసవ లక్ష్మీనర్సయ్య, నిర్మల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి బి.రాజు ముదిరాజు, జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనే దాకా వెంటపడుతం.. :** రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనేవరకు వెంటపడుతామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. నిర్మల్ జిల్లా మామడ, పొన్కల్ ధాన్యం కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్‌ను బీజేపీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ యాత్ర ఎక్కడ ఉంటే అక్కడికి లారీలు పంపి ధాన్యం తరలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చాక రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండల కేంద్రంలోని ఓ రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 50 రోజులు గడిచినా ధాన్యం కొనుగోలు చేయడం లేదని కంటతడి పెట్టాడు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన తలండి నారాయణ, తలండి చంద్రయ్య కుటుంబా లను ప్రభుత్వం ఆదుకోవాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ డిమాండ్



**మే 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం కమ్మర్గాం గ్రామ పంచాయతీ పరిధి లోని గుండెపల్లి గ్రామానికి చెందిన తునికి ఆకు కూలి తలండి నారాయణ వడదెబ్బ తగిలి నిన్న మరణించడం జరిగింది. అదేవిధంగా ఆదివారం రోజున అదే పంచాయతీలోని నందిగామ గ్రామనికి చెందిన తలండి చంద్రయ్య వడదెబ్బతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఆదివాసి గిరి జన సంఘం నాయకులు ఈరోజు గుండెపెల్లి లో నారాయణ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను కలిసిన వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. నారాయణ కుమారుడు శ్రీనివాస్, కూతురు చిట్టి మాట్లాడుతూ తన తండ్రి శుక్రవారం, శనివారం తునికి ఆకులు కోయడానికి వెళ్లారని ఆరోజు వేడికి తట్టుకోలేక అవస్థలు పడ్డారని అన్నారు. సోమవారం కూడా ఇబ్బంది పడుతూ ఉదయం అస్వస్థత కు గురవడంతో 108 అంబులెన్స్‌లో బెజ్జూర్ ఆస్పత్రికి తరలిం చామని చికిత్స పొందుతూ 11 గంటల ప్రాంతంలో మృతి చెందారని తెలం గాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులకు తెలప డంతో ఈ సంద ర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు ఆది వాసీలు మృత్యువాత పడడం బాధాకరమని అన్నారు. ఇద్దరు కూడా వడదెబ్బతోనే మృతి చెందారని వీరిలో తలండి నారాయణ తునికాకు కూలి అని తునికాకు సేకరణ విధానాలకు లోబడి అతని కుటుంబా నికి రావలసిన నష్ట పరిహారాన్ని సదరు కాం ట్రాక్టర్ చెల్లించాలని డిమాండ్ చేశారు.కనీసం కాంట్రాక్టర్ కుటుంబాన్ని పరామర్శించకపోవడం చాలా బాధాకరమని, అధికారులు సైతం ఈ రెండు కుటుంబాలను కలిసి వివరాలు సేకరిం చాలని కోరారు. ఆ కుటుంబాలకు న్యాయం చేసే విధంగా స్థానిక తాసిల్దార్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు.తలండి నారాయ ణ ను కుటుంబ సభ్యులు బెజ్జూర్ ప్రాథమిక ఆసుప త్రికి తీసుకువెళ్లారని ఆసు పత్రిలోనే చికిత్స పొందు తూ తలండి నారాయణ మృతి చెందాడని కానీ ఆసుపత్రి సిబ్బంది కనీసం మరణ ధ్రువీకరణ పత్రం కూడా చేసి ఇవ్వలేదని, ఇది ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి తలండి చంద్రయ్య,తలండి నారాయణ కుటుంబా లను చట్ట ప్రకారం ఆదు కోవాలని,ఆ కుటుంబాలకి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ గాం మాజీ సర్పంచ్ మడప శ్రీనివాస్, సులుగుపల్లి సర్పంచ్ సోయం చిన్నయ్య, స్థానిక ఉపసర్పంచ్ కుడిమేత తిరుపతి, మొర్లిగూడ సర్పంచ్ పోర్తెటి వెంకటేష్ టిఏజీఎస్ మండల అధ్యక్షులు మడే మల్లేష్, ఎలుముల వెంకన్న, సిడాం శంకర్, పెంధం ఆనంద్ కుమార్, తోడసం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ వాఖ్యలను కేటీఆర్ సమర్థిస్తున్నాడా....?

- ప్రజలందరూ గమనిస్తున్నారు - రాజకీయాల్లో ఎప్పుడూ పలువురికి ఆదర్శంగా నిలవాలి తప్ప రెచ్చగొట్టి విధ్వంసాలకి గురిచేసి ప్రజలకు, నాయకులను తప్పు తోవ పట్టించొద్దు - మంత్రి డా. వివేక్ వెంకటస్వామి







**మంచిర్యాల, 28 మే (ప్రజా జ్యోతి) :** బాల్క సుమన్ వాఖ్యలను కేటీఆర్ సమర్థిస్తున్నాడా? అని కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తు న్నారని, రాజకీయాల్లో ఎప్పుడూ పలువురికి ఆదర్శంగా నిలవాలి తప్ప రెచ్చగొట్టి విధ్వంసాలకు గురిచేసి ప్రజలను, నాయకులను తప్పుదోవ పట్టించొద్దని హితవు పలికారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించిన అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడుతూ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని పేర్కొన్నారు. గత ఏడాది 1.10 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరగగా, ఈ ఏడాది 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు చెప్పారు. జూన్ 6 వరకు కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. పెద్దపల్లి జిల్లాలో మూడు గోడౌన్లు కేటాయించామని తెలిపారు. హమాలీల కొరత వల్ల కొంత ఆలస్యం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థ నుంచి 40 లారీలు, గనుల శాఖ నుంచి 45 లారీలు కలిపి మొత్తం 85 లారీలతో ధాన్యం రవాణా జరుగుతోందని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సరైన నీరు అందలేదని ఆరోపిం చారు. బ్యాక్ వాటర్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరుగుతుంటే బీఆర్ఎస్ నాయ కులు రైతులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా రైతులకు భరోసా కల్పించాల్సిన సమయంలో ఆందోళనలు చేయించడం సరికాదన్నారు.

**బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మంత్రి వివేక్.... :** బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి వివేక్ తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని షో చేయాలని చూస్తున్నారని, సింగరేణి భవనం కాల్చాలి, రైలు పట్టాలు కోయాలి వంటి వ్యాఖ్యలు చట్టవ్యతిరేకమన్నారు. తాను గత ఎన్నికల్లో ప్రజలు బాల్క సుమన్‌ను ఓడించారని, ఆ ఫ్రస్టేషన్ తోనే విధ్వంసం సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ధర్నాలకు రైతులు రావడం లేదని బాల్క సుమన్ స్వయంగా ఒప్పుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ వాక్యాలను కే.టి. రామారావు సమర్థిస్తున్నాడా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని మంత్రి వ్యాఖ్యానిం చారు. చట్టప్రకారం నడుచుకోవాలని చెప్పే కేటీఆర్, ఈ వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



**లక్ష్మణ చాంద, మే 28 (ప్రజా జ్యోతి) :** ముస్లింల పవిత్ర పండుగలో ఒకటి బక్రీద్ పండుగ లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గురువారం రోజున ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలను అలంకరించారు. బక్రీద్ పర్వదినాన ఉదయం ఈద్గాలో సామూహిక (నమాజ్) చేసేందుకు ప్రత్యేక ప్రార్థనలను ఏర్పాటు చేశారు. అనంతరం కుద్బా అనే ధార్మిక్ ప్రసంగం వింటారు. బక్రీద్ ను ఈద్-ఉల్-ఆధా, లేదా ఈల్ జుహా అని కూడా అంటారు. ఇది ముస్లింలకు రంజాన్ తర్వాత వచ్చే అత్యంత ముఖ్యమైన పండుగ. వారు ప్రత్యేక ప్రార్థనలను ముగించుకొని అల్లా దయ అందరి పైన ఉండాలని కోరుకొని అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అజారుద్దీన్, ఎండి ఫాజిల్, షాయక్ రాకుల్, మౌలానా, అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్యాల్‌లో "ఆర్" సినిమా చిత్రీకరణ



**లక్ష్మణ చాంద, మే 28 (ప్రజాజ్యోతి) :** వడ్యాల్ గ్రామంలో గురువారం రోజున ఆర్ (రామాపురం) సినిమాను చిత్రీకరిస్తుండగా పిఎసిఎస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి క్లాప్ కొట్టి సినిమా చిత్రీకరణ ప్రారంభించారు. ఈ సినిమా బృందాన్ని అభినందించారు. హీరోగా సంతోష్ కృష్ణ హీరో యిన్లుగా శిరీష కుమారి, భాగ్యరెడ్డి నటిస్తుండగా దర్శకుడు రామకృష్ణ, సహాయ దర్శకునిగా బాల కిరణ్ కోడైరెక్టర్ రవికుమార్, కెమెరామెన్‌గా కంకళ్ళ అశోక్ వ్యవహరిస్తున్నారు.

## గ్రామంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించిన సర్పంచ్



**నేరడిగొండ, మే 28 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని లకంపూర్ (జి) గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామంలోని డ్రైనేజీల్లో చెత్తాచెదారం భారీగా పేరుకుపోవడంతో, గ్రామ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్ ముందస్తు చర్యలు చేపట్టారు. గురువారం ఆమె స్వయంగా రంగంలోకి దిగి, మల్టీ పర్పస్ వర్కర్లతో కలిసి డ్రైనేజీల్లోని పూడికను తీయించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామస్తులు సీజనల్ వ్యాధులు, జ్వరాల బారిన పడకుండా ఉండేందుకే ఈ ముందస్తు పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రైనేజీలను శుభ్రం చేయడం ద్వారా దోమలు, క్రిమికీటకాల ఉధృతిని తగ్గించవచ్చని, తద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవచ్చని పేర్కొన్నారు. పారిశుధ్యంతో పాటు గ్రామంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలకు నిరంతరం సురక్షిత నీటిని అందిస్తామని సర్పంచ్ సుజాత గంగాధర్ స్పష్టం చేశారు.

## రైతు గోస - బీజేపీ భరోసా



**సోన్, మే 28(ప్రజా జ్యోతి):** మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, పార్టీ ఎమ్మెల్యేలు, మరియు ఎమ్మెల్సీలతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యంతో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోజుల తరబడి కల్లాల వద్ద పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే వరి కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులను మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు చెమటకు విలువ ఇచ్చేది బీజేపీ మాత్రమేనని, ప్రతి రైతుకు అండగా నిలిచేది భారతీయ జనతా పార్టీనే అని తెలిపారు.

# "గ్రామ పంచాయతీ చెక్కులు ఎక్కడ?.. ప్రజాధనం దోచేది ఎవరు?"

- కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పంచాయతీ వ్యవహారాలపై వెలుతున్న అవినీతి ఆరోపణలు




**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ మే 28 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. గత ఒకటి, రెండు, మూడు నెలలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎన్ని చెక్కులు లేపారు?, ఆ చెక్కులు ఎవరి పేర్లపై జమయ్యాయి?, చివరి నాలుగు బ్యాంకు ఖాతా సంఖ్యలు ఎవరివి?, ప్రస్తుతం ఆ చెక్కులు ఎవరి చేతుల్లో తిరుగుతున్నాయి? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న లక్షలాది రూపాయల నిధులు నిజంగా గ్రామ పనులకు ఖర్చవుతున్నాయా? లేక కొందరు అధికారుల, మధ్యవర్తుల జేబులు నింపడానికే ఉపయోగపడుతున్నాయా? అనే అనుమానాలు రోజు రోజుకూ బలపడుతున్నాయి. కాగితాలపై పనులు పూర్తి చూపించి, నేలమీద ఒక్క గుంత కూడా కనిపించని పరిస్థితి పలు గ్రామాల్లో కనిపిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. "చెక్కులు ఎవరి వద్ద?.. డబ్బులు ఎవరి ఖాతాల్లో?.. పనులు ఎక్కడ?" అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులను కొందరు తమ సొంత ఆస్తిలా భావిస్తూ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యాలయాలు ప్రజాసేవ కేంద్రాలా? లేక అవినీతి అడ్డాలా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. "సినిమాలు చూడటానికి టైం ఉంది... కానీ గ్రామ ఖాతాలు చూపించడానికి టైం లేదా?" అంటూ ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాల్లో తాగునీరు లేదు, డ్రైనేజీలు దెబ్బతిన్నాయి, రోడ్లు గుంతలమయం అయ్యాయి... కానీ ఖాతాల్లో మాత్రం లక్షల రూపాయల ఖర్చులు చూపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెక్కుల వ్యవహారంపై పూర్తి సమాచారం బయటపెడితే భారీ స్థాయిలో అక్రమాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. కొందరు కార్యదర్శులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, డీపీవో, విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలను సీజ్ చేసి, గత ఆరు నెలల లావాదేవీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతున్నారు. అవినీతి నిరూపితమైతే సంబంధిత అధికారులపై సస్పెన్షన్‌తో సరిపెట్టకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు. "ప్రజల డబ్బు దోచుకునే వాళ్లు ఎంత పెద్ద అధికారులైనా... చట్టం చేతికి చిక్కకుండా తప్పించుకోలేరు" అంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మత సామరస్యమే సమాజానికి బలమైన పునాది

- త్యాగం, ప్రేమ, సహనం, సేవాభావానికి ప్రతీక బక్రీద్
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, మే 28 (ప్రజాజ్యోతి): త్యాగం, ప్రేమ, సహనం, సేవాభావానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ బక్రీద్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం వనపర్తి గోపాలపేట రోడ్డులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి మత సామరస్యం, పరస్పర గౌరవం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా శాంతి, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి జీవితం సమాజానికి స్ఫూర్తి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మే 28 (ప్రజాజ్యోతి): తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సురవరం ప్రతాప్‌రెడ్డి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి తొలి ఎమ్మెల్యే, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షకుడు సురవరం ప్రతాప్‌రెడ్డి 130వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పిం



చారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాప్‌రెడ్డి అన్ని రంగాలలో నిష్ణాతుడిగా, తెలుగు భాష పరిరక్షకుడిగా, సంఘ సంస్కర్తగా, సాహితీవేత్తగా, న్యాయవాదిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్య అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సురవరం జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని, ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ఈద్గా ప్రాంగణాల వద్ద పటిష్టమైన బందోబస్తు



ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగను సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ బందోబస్తు పరిశీలనలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మోతిరాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణా, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# త్యాగం, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ

-రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
-ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి): త్యాగం, విశ్వాసం, దానానికి ప్రతిరూపం బక్రీద్,రంజాన్ తరువాత ముస్లిం సమాజం అత్యంత



భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.
గురువారం త్యాగాలకు, దానాలకు శ్వాసానికి ప్రతికైన టువంటి బక్రీద్ పండుగను మక్తల్ నియోజకవర్గంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కొక్క చోట ఒక్కొక్క వేళలో బక్రీద్ పండుగ ప్రత్యేక నమాజ్‌ను నిర్వహించారు. ప్రత్యేక నమాజ్ అనంతరం ఈద్గా వద్ద రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనము చేసుకొని బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ త్యాగం, విశ్వాసం, దానానికి ప్రతిరూపం బక్రీద్ రంజాన్ తరువాత ముస్లిం సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ ఇది పవిత్ర మక్కా యాత్ర ఈ బక్రీద్ పండుగ నెలలోనే ప్రారంభం కావడంతో



దీనికి ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందని బక్రీద్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని మంత్రి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలోనే ముస్లింలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ ఖవి ,షాబుద్దీన్ ఖాజీ, ఖాదీర్, ఇషాక్, హమీద్ పటేల్, మున్సిపల్ కౌన్సిలర్ రహీం పటేల్, కోఆప్షన్ సభ్యులు బి.శంషుద్దీన్, నాయకులు నూరుద్దీన్, హుసాముద్దీన్, మంజూర్ ఇలాహి, అబ్దుల్ రెహమాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ ,మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ ,బిజెపి జిల్లా నాయకులు బాల్చేడ్ మల్లికార్జున్ ,కాంగ్రెస్ నాయకులు బోయ రవికుమార్,వల్లంపల్లి లక్ష్మణ్, నీల గౌడ్, గోవిందరావు ,గోవర్ధన్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా సంస్కృతులకు సురవరం సేవలు చిరస్మరణీయం

- సురవరం ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 28 (ప్రజాజ్యోతి): తెలుగు భాషా సంస్కృతులకు అపార సేవలందించిన మహనీయుడు సురవరం ప్రతాప్ రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సురవరం ప్రతాప్ రెడ్డి ప్రముఖ చరిత్రకారుడు, రచయిత, పత్రికా సంపాదకుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. తెలుగు భాష అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి ఆయన చేసిన సేవలు అపారమన్నారు. "గోల్కొండ" పత్రిక ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడారని



పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను పుస్తక రూపంలో భవిష్యత్ తరాలకు అందించిన మహనీయుడిగా గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పట్టణ అధ్యక్షుడు కదిరి రాములు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాల బ్రిడ్జీ,బ్యారేజ్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి

-రూ.20 కోట్లతో చిట్యాల-గజరందొడ్డి బ్రిడ్జీ,బ్యారేజ్ నిర్మాణం
-చిట్యాల-గజరందొడ్డి బ్రిడ్జి నిర్మాణంతో 10 గ్రామాల ప్రజల కల నెరవేరబోతుంది: మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి): గత కొన్ని ఏళ్లుగా పెద్దవాగుపై బ్రిడ్జి లేకపోవడంతో మక్తల్, మాగనూర్ మండలాలలోని 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారని ఎన్నికల ప్రచారంలో గ్రామాలలో పర్యటించినప్పుడు వారు కోరిన గ్రామాల ప్రజలు చిట్యాల,గజరందొడ్డి గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందిగా మారి రాకపోకలు నిలిచిపోవడం వల్ల అత్యవసర వైద్య సేవలు పాఠశాలకు రావాల్సిన విద్యార్థులు ఇతర పనులకు వెళ్లాల్సిన ప్రజల కార్యకలాపాలు అందుతుందని ఆయన తెలిపారు. ఇవన్నీ ఆలోచన చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో క్షేత్రస్థాయిలో చర్చించి రూ.20 కోట్లతో బ్రిడ్జి, బ్యారేజ్ నిర్మాణం చేయడంవల్ల రైతులకు రెండు పంటలకు సాగునీటి అంది రైతుల కష్టాలు తీరుతాయని నిర్ధారణకు వచ్చి నిదులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేసి






విధంగానే చిట్యాల– గజరందొడ్డి గ్రామాల మధ్య పెద్ద వాగు పై రూ.20 కోట్లతో నూతనంగా బ్రిడ్జి నిర్మించడంతోపాటు సాగునీటి కోసం నీటి స్టోరేజ్ కై బ్యారేజ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్యాల– గజరందొడ్డి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి,బ్యారేజ్ నిర్మాణ పనులను రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిట్యాల, గజరందొడ్డి,మందిపల్ మొదలగు 10 గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో ఈ నిలిచిపోతాయని చిట్యాల– గజరందొడ్డి గ్రామాలను కలుపుతూ బ్రిడ్జి నిర్మించాలని ఆనాడు ప్రజలు కోరిన విధంగానే మాట తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారమే చిట్యాల–గజరందొడ్డి గ్రామాల మధ్య 20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకొని సాగు కోసం నీటిని స్టోరేజ్ చేసేందుకు వంతెనతో పాటు బ్యారేజీ నిర్మాణం చేయడం వల్ల వాగులో నీటి స్టోరేజ్ తో వేసవికాలంలో కూడా రైతులకు మేలు జరుగుతుందని ఈ బ్యారేజ్ లో నీళ్ళు నిలిచి పోవడం వల్ల చుట్టుపక్కల గ్రౌండ్ వాటర్ పెరిగి దాదాపు వందలాది ఎకరాలకు సాగు నీరు పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. చిట్యాల– గజరందొడ్డి మధ్య బ్రిడ్జి నిర్మాణంతో ఈ 10 గ్రామాల ప్రజల కల నెరవేరబోతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. చిట్యాల–గజరందొడ్డి మధ్య బ్రిడ్జి కం బ్యారేజ్ ను నాణ్యతతో నిర్మించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు మరింత వేగం పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి సంబంధిత కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి తో పాటు అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి.గణేష్ కుమార్, శివరాంరెడ్డి, నజీర్ పాషా,బీజేపీ నాయకులు చిట్యాల లక్ష్మణ్, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖండాంతర ఖ్యాతి గడించిన గద్వాల చీరలు:తెలంగాణ చేనేత వైభవానికి చిరునామా

గద్వాల మే 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన అంశాల్లో "గద్వాల చీర"కు అగ్రస్థానం ఉంది.భారతీయ చేనేత సంప్రదాయంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న ఈ చీరలు కళ,సంస్కృతి, సంప్రదాయం,నేతన్నల జీవనాధారానికి ప్రతీకగా నిలిచాయి.దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లోనూ గద్వాల చీరలు విశేష ఆదరణ పొందుతున్నాయి.దాదాపు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన గద్వాల చీరల తయారీకి అప్పటి గద్వాల సంస్థాన పాలకులు విశేష ప్రోత్సాహం అందించారు.ముఖ్యంగా మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ కాలంలో చేనేత కళ మరింత అభివృద్ధి చెందింది.గద్వాల ప్రాంతంలోని పద్మశాలి, దేవాంగ,స్వకులశాలి,కుర్ని,తొగుట,జాంధ్ర తదితర నేత కుటుంబాలు తమ సంప్రదాయ నైపుణ్యంతో ఈ చీరలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి.గద్వాల చీరల ప్రధాన ప్రత్యేకత పత్తి మధ్యభాగం,పట్టు అంచుల కలయిక."కాటన్ బాడీ–సిల్క్ బోర్డర్"శైలిలో రూపొందే ఈ చీరలు అందం,నాణ్యతలో ప్రత్యేక గుర్తింపు పొందాయి.పత్తి,పట్టును కలిపే"కుట్టు"లేదా "జాయింట్ లాక్" నేసే విధానం అత్యంత క్లిష్టమైన కళగా గుర్తింపు పొందింది.అలాగే స్వచ్ఛమైన జరీ పనితనం ఈ చీరలకు రాజసాన్ని తీసుకొచ్చింది.
"గద్వాల చీరను అగ్గిపెట్టెలో కూడా మడిచిపెట్టొచ్చు"అనే నానుడి ఈ చీరల తేలికదనానికి నిదర్శనం.చీరల అంచులు,పల్లూలో కనిపించే ఆలయ శిల్పకళ ప్రభావిత



డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.వివాహాలు,పండుగలు,శుభకార్యాల్లో గద్వాల చీరలకు ప్రత్యేక స్థానం ఉంది.అమెరికా,సింగపూర్,దుబాయ్ వంటి దేశాల్లో నివసించే భారతీయులు కూడా ఈ చీరలను విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు.గద్వాల చీరలకు భారత ప్రభుత్వం భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్) మంజూరు చేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించింది.ఒక గద్వాల చీర నేయడానికి రోజుల నుంచి వారాల వరకు సమయం పడుతుంది.డిజైన్‌ను బట్టి నెలరోజుల సమయం కూడా పట్టవచ్చు.అయితే ముడి సరుకుల ధరల పెరుగుదల,యంత్రాల తయారీ చీరల పోటీ,మధ్యవర్తుల దోపిడీ కారణంగా నేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త డిజైన్లు,ఆధునిక రంగులు ప్రవేశించినప్పటికీ సంప్రదాయ నేసే కళను కాపాడేందుకు నేత కళాకారులు కృషి చేస్తున్నారు.ఆన్‌లైన్ మార్కెట్ల ద్వారా గద్వాల చీరలు ప్రపంచ వ్యాప్తంగా మరింత చేరువవుతున్నాయి.గద్వాల చీర కేవలం వస్త్రం కాదు;అది తెలంగాణ సంస్కృతి,సంప్రదాయం,నేతన్నల కళాత్మకతకు ప్రతీక.చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా నేత కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.

## శాంతినగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ,జయంతి వేడుకల నిర్వహణ

వడ్డేపల్లి మే 28(ప్రజా జ్యోతి): తెలుగు జాతి ముద్దుబిడ్డ,నందమూరి తారక రామారావు 103వ,జయంతి వేడుకలను శాంతినగర్ మున్సిపాలిటీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పీఠం వరకు వినిపించిన మహనీయుడు ఎన్టీఆర్.పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు"అని కొనియాడారు.అలాగే,సినీ రంగంలో



రాముడిగా,కృష్ణుడిగా నటించి తెలుగు ప్రజల ఇళ్లలో దేవుడిగా పూజలందుకున్న ఎన్టీఆర్,రాజకీయాల్లో సామాజిక న్యాయం,పరిపాలన వికేంద్రీకరణ వంటి విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు.గ్రామీణ పేదల ఆత్మగౌరవానికి విలువ తీసుకొచ్చిన మహానేతగా ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జోహార్ ఎన్టీఆర్" అంటూ నినాదాలు చేశారు.

## రైతుల పొలాలలో దౌర్జన్యంగా మట్టి,రాళ్లు డంపింగ్

-ఇచ్చిన దానికంటే ఎక్కువ భూమి ఆక్రమించుకున్నారని రైతుల ఆవేదన
-రైతుల పొలాల్లో మట్టి,రాళ్లు డంపు చేస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న కాంట్రాక్టర్ల పై చర్య తీసుకోవాలి: జి.వెంకటరామిరెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి): మన ప్రాంతం చెందుతుందని కోట్లు విలువ చేసే తమ భూమిని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఇవ్వడం జరిగిందని, కానీ కాంట్రాక్టర్లు ఇచ్చిన భూమి కంటే అదనంగా 20 మీటర్ల భూమిని కాలువలలో తవ్విన మట్టి,రాళ్లు వేసి ఆక్రమించుకోవడం వల్ల తమ పంట పొలాలను చదును చేసుకునేందుకు ఇబ్బందిగా మారుతుందని భూ నిర్వాసితులు రైతులు ఆవేదన చెందుతున్నారు. నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్లు రైతులను నిర్లక్ష్యం చేస్తూ రైతులకు ఎలాంటి సమాచారం అందించకుండా పంట పొలాల్లో దౌర్జన్యంగా కాలువల్లో తవ్విన మట్టిని రాళ్లను వేసి భూమిని ఆక్రమించుకోవడం జరుగుతుందని కాచువార్ గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇట్టి విషయాన్ని కాచువార్ గ్రామ రైతులు భూ నిర్వాసితుల సంఘం దృష్టికి తీసుకువెళ్లగా గురువారం మక్తల్ – నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకటరామిరెడ్డి గోవింద్ రాజ్,చింతలి అంజప్పతో పాటు తన బృందం రైతులతో కలిసి మక్తల్ మండలం కాచువార్ గ్రామ సమీపంలో కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను పంట పొలాలను
పరిశీలించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ భూసేకరణలో భాగంగా 20 మీటర్ల పరిధిలో కాలువ పనులు నిర్వహించాల్సి ఉండగా,కాంట్రాక్టర్లు పక్కనే ఉన్నటువంటి రైతుల భూములను అదనంగా 15 నుండి 20 మీటర్ల దాకా ఆక్రమించుకోవడం జరిగింది. వర్షపు నీరు వెళ్లాల్సిన దగ్గర కాంట్రాక్టర్లు అడ్డంగా మట్టిని వేయడంతో రాఘవేందర్ రెడ్డి అనే రైతు మూడు ఎకరాల వరకు పంట పొలంలో నీళ్లు నిలిచిపోవడంతో పొలాన్ని చదును చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నాడని అలాగే వెంకటయ్య గౌడ్, ప్రమీలమ్మ,వడ్డే శివరాములు సంబంధించిన ఆరు ఎకరాల భూమిలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాలువల్లో తీసిన రాళ్లను,మట్టిని రైతుల



పొలాల్లో వేయడం సరైన పద్ధతి కాదని కాంట్రాక్టర్ల దౌర్జన్యం నిర్లక్ష్యం కారణంగా సాయి రెడ్డి, వెంకటేశ్వరమ్మ, గోపాల్ రెడ్డి, అంజప్ప,మహేందర్, బాలప్ప లు సుమారు 15 ఎకరాల తమ పంట పొలాల్లో పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ పై జిల్లా అధికారులు చర్య తీసుకుని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు వ్యవహరించి రైతుల సహనాన్ని పరీక్షించవద్దని ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. రైతులకు న్యాయం చేయకపోతే కాంట్రాక్టర్కు వ్యతిరేకంగా ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ రైతులంతా ఐక్యంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని నిలదీయడానికి ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా చింతల అంజప్ప మాట్లాడుతూ జిల్లా అధికారులు రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాఘవేందర్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,సాయి రెడ్డి, వెంకటేశ్వరమ్మ, గోపాల్ రెడ్డి, అంజప్ప,మహేందర్, బాలప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొక్కలగడ్డలోని ఈద్గా మైదానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్లెకు పట్టం కడుతున్న ప్రజా ప్రభుత్వం

**- ములుగు జిల్లా సర్పంచుల ఫోరం**



**ములుగు మే 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా సర్పంచుల ఫోరం తరఫున ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దనసరి సీతక్క తీసుకుంటున్న నిర్ణయాలతో గ్రామ పంచాయతీలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయి, పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు అన్న జాతిపిత మహాత్మా గాంధీ మాటలను అనుసరిస్తూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీతక్క చారిత్రాత్మక జనహిత ప్రజా సంక్షేమ పరిపాలనతో పల్లెలకు మహర్దశ రానుంది అని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ సొంత ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసుకునే వెసులు బాటు. ఇకపై గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని తమ బ్యాంకు ఖాతాల్లోనే ఉంచుకుని అవసరాలకు ఖర్చు చేసుకునే అవకాశం.గత ప్రభుత్వంలో పంచాయతీల డబ్బును ట్రెజరీ ఖాతాల్లో జమ చేయాల్సి రావడంతో గ్రామాల్లో చిన్న చిన్న పనులకు ఇబ్బందులు ఏర్పడేవి కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆ నిబంధనలను మార్చి... గ్రామాలకు తిరిగి స్వేచ్ఛ ఇస్తోంది. దీంతో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం లాంటి చిన్న చిన్న అభివృద్ధి పనులు త్వరగా చేసుకునే అవకాశం ఉంటుంది."పల్లె బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది" అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం అని అన్నారు.గ్రామ పంచాయతీలను బలోపేతం చేసి... గ్రామాల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లడమే కాకుండా గ్రామాల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తోంది.రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఫస్ట్ తారీకున జీతాలు అందేలా మంత్రి సీతక్క ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల కోసం ప్రతి నెలా ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అని అన్నారు.దీంతో గ్రామ గ్రామాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికులు, గ్రామాల ప్రజలు, వార్డు మెంబర్లు, సర్పంచులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,మంత్రి సీతక్క కి పాలాభిషేకాలు చేస్తూ పల్లెల్లో పండుగలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖకు మంత్రిగా వ్యవహరిస్తున్న సీతక్క కి రాష్ట్రవ్యాప్తంగా జనం నీరాజనాలు పడుతున్నారు. అని ఆయన అన్నారు.

## మిత్రుడి కుటుంబాన్నీ పరామర్శించిర్శి 50 కేజీల బియ్యం పంపిణీ

- వ్యవస్థాపక అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాస్
- స్వామి వివేకానంద యూత్ క్లబ్ కాట్రపల్లి



**రాయపర్తి మే 28 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో ఇ గురువారం స్వామి వివేకానంద యూత్ కమిటీ సభ్యులు ఇటీవల మరణించిన ఆ యూత్ మాజీ సభ్యుడు దివంగత మండల వెంకటరమణ ఇంటికి వెల్లి వారియొక్క ఆత్మకి శాంతి 0చేకూరాలని ప్రార్థించి వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ యూత్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్, అధ్యక్షులు చెనబోయిన కుమార్, మాజీ అధ్యక్షులు చెనబోయిన మధు,క్యాషియర్ అందే వేంకట మల్లయ్య, కార్యవర్గ సభ్యులు దీగోజు బ్రహ్మాచారి, మోతే సతీష్,చెనబోయిన విజయ్, కొత్తపల్లి రఘు లతో పాటు వారియొక్క కుటుంబసభ్యులు పాల్గొనడం జరిగింది.

## కోరం కేశవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి 100 కేజీల బియ్యం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 28 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో కోరం కేశవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన పరుపాటి యాదవ రెడ్డి. రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, తాటికాయల కేతమ్మ, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట కొమురయ్య, ఈదులకంటి సంపత్, ఈరెడ్డి చంద్రా రెడ్డి, సుధీర్ రాజు, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

**త్యాగం, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా బక్రీద్**





**ఎల్కతుర్తి మే 28 (ప్రజా జ్యోతి) :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్‌రావు గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు బాషబోయిన రామ సింగనబోయిన రాములు సింగన బోయిన కోమల కుమారస్వామి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చు శ్రీధర్‌రావు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ అనేది త్యాగం, విశ్వాసం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ప్రవక్త ఇబ్రాహీమ్ గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఎ ఎం సి డైరెక్టర్ మాట్లాడుతూ, మండలంలోనే సూరారం లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో నివసిస్తున్న గ్రామంగా సూరారం ప్రసిద్ధి చెందిందని గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో అన్ని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బచ్చు బాబురావు, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొలుగూరి భాస్కర్, మాజీ ఉపాధ్యక్షుడు ఇరువాల సాంబయ్య, సీనియర్ నాయకులు భాషబోయిన వీరప్ప, కుర్ర ప్రకాష్ గౌడ్, చల్లూరి వేణు,పొలాటి వేణుగోపాల్ రావు, తిరుమల్ రావు,వేముల రాజు,ఇర్వాల ఛత్రపతి,గోసిక రవి, గోసిక తిరుపతి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఈద్గాలో ఘనంగా బక్రీద్ వేడుకలు





**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఇనగాల**

**పరకాల, మే 28, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదిన వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈద్గాలో ముస్లింలతో కలిసి ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం గంగా-జమునా తెహజీబ్‌కు నిదర్శనమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు, మహిళలకు వన్‌టైమ్ ఆర్థిక సహాయం, వెనుకబడిన వర్గాలకు గ్రాంట్లు, టూల్‌కిట్లు, మోపెడ్ వాహనాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రేమ, త్యాగానికి ప్రతీక బక్రీద్ - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మే 28, (ప్రజా జ్యోతి) :** ప్రేమ, త్యాగం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగస్ఫూర్తికి గుర్తుగా జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి త్యాగం, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే వారే నిజమైన దైవభక్తులని అన్నారు.

ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం, సోదరభావంతో ముందుకు సాగాలని, సమాజంలో శాంతి సామరస్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం

- అర్హులైన లబ్ధిదారులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి
- పంచాయతీరాజ్, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**మంగపేట మే 28 (ప్రజా జ్యోతి) :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ములుగు జిల్లా మంగపేట మండలకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణిలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మంగపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని,చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని మంత్రి సూచించారు.ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని,బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హులైన లబ్ధిదారులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఇందిరామహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోళ్లను పరిశీలించిన హసన్‌పర్తి సీఐ



**హసన్‌పర్తి, మే 28 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి సీఐ ఏ. మహేందర్ సిద్ధాపూర్, అర్వపల్లి గ్రామాల్లోని రైతు కేంద్రాల్లో ధాన్య కొనుగోలు కార్యక్రమాలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు చెల్లింపులు, నాణ్యత తనిఖీలు, రైతు సంక్షేమానికి అందుతున్న సౌకర్యాలపై సిబ్బందితో చర్చించారు.రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, కొనుగోళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా సాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.

## దేవరుప్పులలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**దేవరుప్పుల మే 28, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఈద్గాల్లో ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ.. 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా, పలు ప్రాంతాల్లో మిఠాయిల పంపిణీ జరిగింది.

## 50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు

- రైతులు వినియోగించుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్



**నడికూడ, మే 28, (ప్రజాజ్యోతి):** రాబోయే వానాకాలం-2026 సాగు సీజన్‌కు సంబంధించి పచ్చిరొట్ట సాగుకు అవసరమైన జీలుగ విత్తనాలు నడికూడ మండలంలోని నార్లపూర్ గ్రామంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు. ప్రస్తుతం మొత్తం 150.30 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. 30 కిలోల జీలుగ విత్తన సంచి ధర రూ.4,905 కాగా, ప్రభుత్వ 50 శాతం సబ్సిడీతో రైతులు రూ.2,452.50 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక 30 కిలోల సంచి రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతుందని వివరించారు. విత్తనాలు పొందదలచిన రైతులు పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు

**నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి అడప నరసింహారావు**



**నర్సంపేట మే 28 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్‌లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి, నూట మూడవ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి, స్వీట్ పంపిణీ చేయటం జరిగింది. అనంతరం అడుప నర్సింగరావు మాట్లాడుతూ మహానుభావుడు అన్న ఎన్టీ ఆర్ 1982లో పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారం ఏర్పాటు చేసి తనకంటు ప్రపంచం లోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న గొప్ప నాయకుడు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు , పేదవారు పడుతున్న బాధలు చూసి ఎన్నో పతకాలు రూపొందించి వాళ్ళ అవసరాలకు కూడు,గూడు,బట్ట. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు.ప్రజలు ఇబ్బంది పడకుండా పటేల్ పట్వారీ వ్యవస్థ ను రద్దు చేసి మండలాల ఏర్పాటుతో పాటు పింఛన్ విధానాన్ని కూడా కల్పించారు. ప్రపంచం లో తెలుగు వారు ఎక్కడ ఉన్న తెలుగు వారి గౌరవాన్ని నలు దిశల నిలబెట్టిన దార్శకుడు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే ఆలోచనతో చేనేత వస్త్రాలు ధరించాలని చీర ధోతి అందించారు. సిని రంగంలో తన నటనతో కోట్లాది అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానుభావుడు ఎన్టీ ఆర్ ఎప్పటికీ చిరస్మరణీయులు, అని తెలిపారు ఈ కార్యక్రమంలో కొక్కు జంపయ్య, పంచమర్తి రామారావు,తోట వెంకన్న,నాయిని కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



# త్యాగనిరతి ప్రతీక బక్రీద్....

## ముస్లింలకు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ శుభాకాంక్షలు



**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి) :** త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్ అని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గడ్డిపల్లి ఈద్గా కు ఎస్ఐ ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం చేయడానికి సిద్ధపడిన గొప్ప సంఘటనను స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఎస్ఐ గుర్తు చేశారు. బక్రీద్ పండుగ మనిషికి త్యాగం,దాతృత్వం, విశ్వాసం, మానవత్వం వంటి గొప్ప విలువలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై నమ్మకంతో సన్మార్గంలో ముందుకు సాగాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తున్నదని తెలిపారు. తమకు ఉన్నదాంట్లో కొంతైనా అవసరమైన వారికి పంచిపెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ ప్రపంచానికి చాటి చెబుతున్నదని అన్నారు. మండలంలోని కీతవారిగూడెం, పొనుగోడు,కల్మలచెరువు,గానుగ బండ,కుతుబ్ షాపురం,అప్పన్నపేట, అబ్బిరెడ్డిగూడెం,గరిడేపల్లి గ్రామాల్లో ముస్లిం కుటుంబాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా,మస్తాన్,కాసిం,సఫియా మీరా, మస్జిద్ ముజాన్ సైదా తోపాటు కల్మలచెరువు,పొనుగోడు,గానుగ బండ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్

## హుజూర్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్



**గరిడేపల్లి,మే 28(ప్రజా జ్యోతి) :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగా,రాజకీయ నాయకుడిగా తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. "తెలుగువారి ఆత్మగౌరవం" నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. అనంతరం గరిడేపల్లిలో పండ్లు, పొనుగోడులో పులిహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసరి నాగయ్య ముదిరాజ్,పోలగాని సురేష్ గౌడ్,పాతకోటి లింగారెడ్డి,మాజీ సర్పంచు నందిపాటి సైదులు,బిల్లా వెంకటేశ్వర్లు,బాల్తు రామనాథం, సింగిరెడ్డి వెంకటరెడ్డి,బాల్త్ భాస్కర్ , దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి,టిడిపి నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# తుంగతుర్తికి నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలి

## – వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో అవసరం : దాయం ఝాన్సీ రాజిరెడ్డి



**తుంగతుర్తి, మే 28,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన బీఎస్సీ నర్సింగ్ కళాశాలల్లో ఒకదాన్ని తుంగతుర్తి మండల కేంద్రంలో స్థాపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...వెనుకబడిన ఈ ప్రాంతంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే వైద్య సేవలు మెరుగుపడటంతో పాటు స్థానిక యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆమె అన్నారు. ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చొరవ తీసుకుని తుంగతుర్తికి నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశ్నించే వ్యక్తులే లక్ష్యంగా బిజెపి రాజకీయ దాడులు



**మోత్కూరు, మే 28 (ప్రజా జ్యోతి) :** కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఐ(యం)పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ ఇంటిపై ఈడీ సోదాలు బీజేపీ చేస్తున్న రాజకీయ దాడులేనని, కేంద్ర దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే వ్యక్తులనే లక్ష్యంగా దాడులు చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. గురువారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నల్ల వస్త్రం ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక నేరాలకు సభందించి సిపిఎం నాయకులు ఏ ఒక్కరిపై కేసులు నమోదు కాలేదని పేర్కొన్నారు. సిపిఐ(యం) విలువలతో కూడిన నీతివంతమైన పార్టీ అని కార్పొరేట్ శక్తుల నుండి ఇతర పార్టీలు తీసుకున్న విధంగా ఎన్నికల బాండ్లు కూడ తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం కేరళలో కాంగ్రెస్ నాయకులపై ఆర్థిక వ్యవహారాల విషయంలో అనేక కేసులున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని, కార్పొరేట్ చేతుల్లో ఉన్న విద్య, వైద్య రంగాలను తమ అధీనంలోకి తీసుకొని దేశంలోని ప్రజలందరికి ఉచ్చిత విద్యా, వైద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, దడిపల్లి సైదులు, గంటెపాక బుచ్చిరాములు, కేశమేని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చొరవతో మండలానికి అభివృద్ధి బాట


## – పూర్తైన బీటీ రోడ్లు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు – మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**గరిడేపల్లి,మే 28,(ప్రజా జ్యోతి) :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గరిడేపల్లి మండలంలో చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తికావడంతో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం గ్రామాల్లో గురువారం మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పైడిమరి రంగనాథ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మట్టి రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఇప్పుడు నాణ్యమైన బీటీ రోడ్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మండలంలోని లింక్ రోడ్లన్నీ అభివృద్ధి చెందుతున్నాయ ని పేర్కొన్నారు. గానుగబండ నుంచి హనుమంతలగూడెం, కల్మలచెరువు,పరెడ్డిగూడెం వరకు ఉన్న రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడంతో ప్రజలకు రాకపోకలు సులభతరమయ్యాయని తెలిపారు. మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కొండాయిగూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి,మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగేంద్రబాబు,జిల్లా నాయకులు బచ్చలకూరి కృష్ణ,ఆరే కృష్ణారెడ్డి, వరలక్ష్మి,సతీష్,శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

## – ఎన్టీఆర్ తెలుగుజాతికి గర్వకారణం
## – మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు పాల్గొని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగా రావుతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుజాతికే గర్వకారణం ఎన్టీఆర్ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. తనతోపాటు పాటు ఎంతోమందికి రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహనీయుడు అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, సేవా సమితి పెద్దలు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, గంటా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మాధవరావు, గుళ్ళపల్లి సురేష్, కనగాల నాగేశ్వరరావు, బత్తినేని హనుమంతరావు, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, జనపనేని కృష్ణ తదితరులు పాల్గున్నారు.

# త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్







**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ మే 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గా లోముస్లింల ప్రార్థన అనంతరం వారిని కలిసి బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి అన్నారు. బక్రీద్ పవిత్ర పండుగ అని, బక్రీద్ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని, ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామని, విద్య మరియు ఉపాధి రంగాలలో అవకాశాలు అందించామని తెలిపారు. ముస్లింల కోసం పట్టణ ప్రాంతాల్లో షాదీఖానాల నిర్మాణం చేపడతామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో కూడా అవకాశాలు కల్పించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ఎలాంటి మత ఘర్షణలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జీవిస్తున్నారని అన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, ప్రజా ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ త్యాగం మరియు సేవా మార్గాన్ని గుర్తు చేసే పండుగ బక్రీద్ అని అన్నారు. ముస్లిం ల కు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్. వై. అశోక్ రెడ్డి, ఏఎస్పి రమేష్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

**– జూన్ 2న లబ్ధిదారులకు పంపిణీ**
**– జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**









**మిర్యాలగూడ, మే 28, (ప్రజాజ్యోతి) :** నెలాఖరులోగా మిర్యాలగూడలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )తో కలిసి పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తాల కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. జూన్ 2 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. అనంతరం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. జూన్ 2 న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నందున సీసీ రోడ్లు,వాటర్ ట్యాంకులు , తాగునీటి ట్యాపులు, విద్యుత్ సౌకర్యాలు, కిటికీలకు గ్లాసులు, బాత్రూములు, ట్రాన్స్‌ఫార్మర్, స్ట్రీట్ లైట్లు తదితర అన్ని పనులను పూర్తి చేసి అప్పగించాలని, ఈ నెల 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేయాలని జిల్లా కలెక్టర్ఆదేశించారు. పార్కులు, వాటర్ ప్లాంట్లు, గదుల శుభ్రత, సానిటేషన్,మరుగుదొడ్లు, మొక్కల నాటడం, మిషన్ భగీరథ నీటి సరఫరా, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి ఇంటికి నీటి ట్యాపులు, ఎలక్ట్రికల్ లైన్లు, పంప్ హౌస్‌లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అలాగే గుంతల రోడ్ల మరమ్మతులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి లైన్లు పూర్తిచేయాలని, తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేయించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కరెంట్, ఫ్యాన్లు, బోర్డుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఇ శ్రీనివాస్, పంచాయతీ డి ఈ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## – జెఎసి నాయకులు



**మిర్యాలగూడ, మే 28, (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరినీ గౌరవించి, సన్మానించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమకారుడు, జేఏసీ నాయకుడు ,ప్రముఖ వైద్యులు జాడి రాజు అన్నారు. గురువారం స్థానిక బీసీ భవన్‌లో జరిగిన ఉద్యమకారుల సమావేశానికి జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేత మాలోత్ దశరథ్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సామూహిక ఉద్యమాలతోనే తెలంగాణసాధించబడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్నారని ఆంధ్ర పాలక పక్షాన్ని దిక్కరించారని పేర్కొన్నారు. ఉద్యమం మరింత ఉధృతం కావడంతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు తెలంగాణను ప్రకటించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన నాయకులను గుర్తించి గౌరవించి సన్మానించుకుంటే ఉద్యమకారులు ఆనందపడతారన్నారు. ఇప్పటివరకు ఉద్యమకారులను సన్మానించిన వారు ఎవరూ లేరని తెలంగాణ ఉద్యమకారు ఫోరం ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు సన్మానించాలని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. నిజమైన నిక్కర్సైనఉద్యమకారులను గుర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాదుగుల శ్రీనివాస్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్,బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఇక్బాల్, జేఏసీ నాయకులు కొండారపు నాగేశ్వరరావు, నీలకంఠ నాయక్, కళాకారుడు కిరణ్,చిలుకూరి శ్యామ్, షోయబ్, తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డు తమ్మరలో వాగు పూడికతీత పనులు ప్రారంభం

## – వరద నీటితో ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేస్తాం
## – మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు



**కోదాడ టౌన్,మే 28 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా మున్సిపాలిటీ పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టామని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని 17వ వార్డు తమ్మర సమీపాన ఉన్న వాగులో పూడికతీత, పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను ఆమె స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో వాగులో పూడిక, వ్యర్థాల కారణంగా వరద నీరు సాఫీగా ముందుకు సాగక పట్టణ ప్రజలు,శిరిడి సాయి నగర్ ప్రాంత వాసులు ముంపునకు గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకే వర్షాలు పడకముందే ముందస్తు చర్యలతో వాగును శుభ్రం చేయిస్తున్నామని వివరించారు. వరద నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి కౌన్సిలర్లు యలమందల నరసయ్య, కర్రీ సుబ్బారావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నాగేంద్రబాబు, శ్రీనివాస్, భాస్కర్,లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి





## – తెలుగు జాతికే గర్వకారణం ఎన్టీఆర్

**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి) :**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, కోడె వాసు, భయ్యా నారాయణ, జనపనేని కృష్ణ,కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

(ప్రజాజ్యోతి, నందిపేట్)





నందిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాహ్‌లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. ప్రార్థనల అనంతరం సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని బీదలకు, బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. హిందూ, ముస్లింలు కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.

**"గోవు ఖుర్బానీ చేయవద్దు - ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పండుగ చేసుకుందాం"**

– జామే మస్జీద్ ఇమామ్ జామే మస్జీద్ ఇమామ్ ఈద్గాహ్‌లో ప్రసంగిస్తూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని తెలిపారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సేవాభావం, మానవత్వం, ప్రేమాభిమానాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే గోవు ఖుర్బానీ చేయవద్దని, పరస్పర మత భావాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై వ్యర్థాలు పడవేయకుండా పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.

# జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు సౌమిత్ ఎంపిక

కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే – 28 :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి యెనుగందుల సౌమిత్ జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేముల నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సౌమిత్ నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచాడు. అక్కడ చూపిన ప్రతిభ ఆధారంగా అతను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు గోవాలో జరగనున్న 9వ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో సౌమిత్ తెలంగాణ జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు.తమ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, పీడీ వేముల నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు. సౌమిత్ జాతీయస్థాయిలో కూడా రాణించి, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. జాతీయ పోటీలకు ఎంపికైన సౌమిత్‌ను సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్, కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## సిరికొండలో ఘనంగా

# బక్రీద్ వేడుకలు సామూహిక ప్రార్థనలు

సిరికొండ( ప్రజా జ్యోతి) మే 28



సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంతోత్సవాల మధ్య జరుపుకున్నారు పండుగ రోజు ఉదయాన్నే చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లిం పురుషులు, పిల్లలు నూతన వస్త్రాలు ధరించి స్థానిక



ఈద్గా మైదానాల వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించినట్లు ముస్లిం కమిటీ, జమేతుల్మా మండల అధ్యక్షులు లియాకత్ అలీ తెలిపారు ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు సామూహిక నమాజు పూర్తయిన తర్వాత మత గురువులు( ఇమామ్ లు ) మతగ్రంథాలను చదివి సేవా భావం, మానవత్వం, పెంపొందించుకోవాలని సూచించారు ముస్లింలు పిల్లలు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరిన

# వివో ఎలా సమ్మె కనిపించని ప్రభుత్వం

– కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్

ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 28



ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద వివోఏలు చేపట్టిన నిరాహార దీక్ష నాల్గవ రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు విధులు నిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. అదేవిధంగా 58 జీవోను వెంటనే రద్దు చేయాలని పనికి తగిన పారితోషకం ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్రిక్తవం చేస్తామని హెచ్చరించారు. నాలుగో రోజుకు చేరిన మమ్మల్ని పట్టించుకోకుండా మా సమస్యలు పరిష్కరించకుండా మాతో వెట్టి చాకిరి చేయించుకుంటూ మేము చేసిన డిమాండ్లు ఒప్పుకోకపోతే మరింత ఉద్విత్తం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సరళ కవిత లావణ్య సువర్ణ కిషన్ రాధిక భాగ్య సప్న అజిత పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో బక్రీద్ వేడుకలు

# ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు

ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 28

ఇందల్వాయి మండల కేంద్రంలోని బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదుగా వద్ద మసీదుల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకొని అల్లాను ప్రార్థించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని క్షేమంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. ముస్లిం మత పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పండుగను పెద్దల సమక్షంలో నిర్వహిస్తామని పెద్దలను జ్ఞాపకం చేసుకొని ఈదుగా వద్ద ప్రార్థనలు చేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటాం అని పెద్దలు చెప్పడమైనది బక్రీద్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన పర్వదినం అని పేర్కొంటారు ప్రేమ త్యాగం సహనానికి ప్రతిగా ఈ పండుగ నిలుస్తుందని అన్నారు. అల్లా కరుణతో సమాజంలో శాంతి భద్రత నిలకోవాలని కోరుతూ ప్రత్యేక దువ్వ ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఎస్కే కాజా. ఎస్ కే తాహెర్. తాజుద్దీన. అఖిల్ ఖాన్. హాయ్ మధు ఖురేషి. కరీం. గఫర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలకు ఎంపికైన

# సత్యశోధక్ విద్యార్థులు అభినందించిన ప్రిన్సిపాల్ నర్సయ్య

సిరికొండ (ప్రజా జ్యోతి )మే 28





సిరికొండ మండలం కేంద్రంలోని ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా లోని వివిధ గురుకుల పాఠశాలలకు 24 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి. ప్రణిత (ధర్మారం – జి ), ఎం. రుద్ర, డి. అభిలాష్, బి. రిష్విత్ (ధర్మారం – బి), కె. ధర్షిణి, ఆర్. అద్విత (సుద్దపల్లి), వి. సాహిత్య, పీ. నిత్యశ్రీ, టి. కీర్తిక, ఎస్. దీక్షిత, (చిమన్‌పల్లి – జి), కె. అభినయ్, కె. అభిషేక్ (చిమన్‌పల్లి – బి) ఎం. శ్రీవర్షిణి (బోధన్ – జి), జి. అక్షయ్ కుమార్ (బోధన్ – బి), బి. శ్యాంసుందర్, టి. శివచరణ్ (యెల్లారెడ్డి), బి. అఖిరానందన్, ఎం. శశి కుమార్ (ఉప్పల్‌వాయి), సిహెచ్. అభిలాష్ (ఇందల్‌వాయి), ఎన్. ప్రిన్సీజోయ్ (కంజర), బి. సుకృతి (తిర్మన్‌పల్లి), ఎ. రజ్నీష్ (వేల్పూర్), జి. అశ్విన్ (రాంపూర్), జి. రిష్వంత్ గౌడ్ (పోచంపల్లి) లు 2026–27 విద్యా సంవత్సరానికి ఎంపికయ్యారు. గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషి మరియు నాణ్యమైన బోధనతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం మరియు విద్యార్థుల పట్టుదల ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ రాజకీయ

# కక్ష సాధింపు ధోరణి విడనాడాలని సిపిఎం నిరసన

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 28:









కేరళ మాజీ ముఖ్యమంత్రి ఈనాటి ప్రత్యక్ష నాయకుడైన. పినరై విజయఅ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో ఈడి దాడులను చేయించిందని ఈ దాడులను నిరసిస్తూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసన ధర్నాను నిర్వహించి బిజెపి కక్ష సాధింపు ధోరణికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేయడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో సిపిఎం పార్టీ నాయకులు అత్యంత నీతి నిజాయితీతో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పని చేయటం జరుగుతుందని. గత పది సంవత్సరాల పాటు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరై విజయం సొంత ఇల్లు కూడా లేకుండా ముఖ్యమంత్రి పదవి దిగిపోయిన వెంటనే అద్దె ఇంట్లోకి వెళ్లిపోవటం జరిగిందని అటువంటి నిజాయితీపరుడు అయిన విజయం మరియు ఆయన కుటుంబ సభ్యుల ఇండ్లపైన ఈడి దాడులను నిర్వహించటం జరిగిందని. ఈ సోదాల్లో అధికారులకు ఎటువంటి ఆధారాలు లభించలేదని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకొనుట కొరకు ఈడిని, సిబిఐ, ని ఇన్కమ్ టాక్స్ ను ,తదితర సంస్థలను ఉపయోగించుకొని బయోత్పాత వాతావరణాన్ని సృష్టించి ఆ నాయకులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, కానీ దేశంలో అత్యంత తక్కువ కాలంలోనే కుబేరులుగా మారిన ఆదాని, అంబానీ, తదితర పెద్ద కార్పొరేట్ వ్యక్తుల ఇళ్ల పైన మాత్రం ఎటువంటి దాడులు జరపకుండా, తమ అవసరాలకు ఉపయోగపడే విధంగా వారిని ఉపయోగించుకుంటున్నారని స్వాతంత్ర ఉద్యమంలో ఎటువంటి పోరాటం చేయని బిజెపి నాయకులు ఈరోజు దేశ జాతీయత విలువల గురించి మాట్లాడుతున్నారని ,కానీ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్రం నా జన్మ హక్కు అనే నినాదంతో బ్రిటిష్ వారి తూటాలకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన కమ్యూనిస్టులకు, ఇటువంటి ఈడీ దాడులతో భయపెట్టాలనుకుంటే వారివి అవివేకమే అవుతుందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల మూలంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్న సందర్భంలో వారిని దృష్టిని మరల్చడం కోసం సిపిఎం నాయకుల ను ఈడి దాడులు చేశారని ఇటువంటి ఈడీలు, బోడీలు, మోడీలు ఏమి చేయలేవని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ తన విధానాన్ని మార్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆలోచించాలని ఆయన అన్నారు. లేని ఎడల రాబోయే కాలంలో సిపిఎం పార్టీ రాజకీయంగానే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతుందని, ప్రజలందరూ ఈ కక్ష సాధింపు ధోరణికి వ్యతిరేకంగా కలిసి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు జిల్లా కమిటీ సభ్యులు సుజాత నగర నాయకులు నల్వాల నరసయ్య, అనసూయమ్మ, అనిత ,అంజయ్య, ఈవీఎల్ నారాయణ అబ్దుల్, రాము, ఇమామ్, రాజు, సతీష్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్

# పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

– రాజేష్ చంద్ర – ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)



బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణంలో,



ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈద్గాకు ప్రార్థనల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, మరియు పార్కింగ్ వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు.జిల్లాలోని అన్ని ఈద్గాలు మరియు మసీదులలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలోని ముఖ్య ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతర పెట్రోలింగ్ (గస్తీ) కొనసాగించామని ఎస్పీ వివరించారు. ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, సోదరభావంతో శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)



మాచారెడ్డి మండలంలోని లచ్చపేట మహాబాల రైస్ మిల్ లక్ష్మీరావులపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ కలిసి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లు, అన్‌లోడింగ్ ప్రక్రియ, రవాణా ఏర్పాట్లను సమీక్షించారు. ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.బక్రీద్ పండుగ సందర్భంగా డ్రైవర్ల కొరత లేకుండా రవాణా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఇటీవల రవాణాదారులతో సమావేశం నిర్వహించి, నిరంతర రవాణా సేవలు కొనసాగించాలని ఆదేశించారు.వరి రవాణాలో పాల్గొంటున్న డ్రైవర్ల సేవలను అభినందిస్తూ, ముఖ్యంగా మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.



జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రవాణాదారులు, డ్రైవర్లు అభినందిస్తూ,వరి ధాన్యం సకాలంలో తరలింపునకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినం సందర్భంగా

### ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

– మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ప్రతినిధి మే 28. (ప్రజాజ్యోతి)


పవిత్రమైన బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో గల ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ .ఈద్–ఉల్–



అజ్హా పండుగ విశ్వాసం, త్యాగం, కరుణ, మానవత్వం వంటి గొప్ప విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటిలో శాంతి,



సంతోషం, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం నిండాలని ఆకాంక్షించారు. సమాజ సేవ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ మరింత బలోపేతం చేసుకోవాలని పిలు పునిచ్చారు. కుల గణనలో ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలి అన్నారు బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన చర్యలపై ధ్వజం ఎత్తారు.గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే ప్రతిపాదనకు మద్దతు తెలిపారు.కుల గణన మరియు ఎస్.ఐ.ఆర్ పై దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, కుల గణన ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడాతూ.రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన (సెన్సస్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన అత్యంత కీలకం. దీనిపై స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి" అని ఆయన ఆదేశించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను అక్రమంగా తొలగిస్తూ దేశ మనుగడకే ప్రమాదం తెచ్చేలా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.రాష్ట్రాలపై ఒత్తిడి,బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలలో ఎలక్షన్ కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి, 'ఎస్ ఐ ఆర్' పేరుతో లక్షలాది ప్రతిపక్ష ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తున్నారని మండిపడ్డారు.ఇందుకు బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలే ఉదాహరణలు.పశ్చిమ బెంగాల్‌లో అధికారం దక్కించుకోవడం కోసం ఏకంగా 95 లక్షల ఓట్లను తొలగించారని, అలాగే బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహాలో ఓట్లను తొలగించి అక్రమంగా ఎన్నికల్లో గెలిచారని ధ్వజమెత్తారు.ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి, తమ వివరాలను అందిస్తూ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని మరియు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.గంగా–జమునా తహజీబ్ వర్ధిల్లాలి -- గోవుకు మద్దతుభారతదేశం ఎంతో కాలంగా 'గంగా–జమునాతహజీబ్' భిన్నత్వంలో ఏకత్వం అనే సాంప్రదాయంతో వర్ధిల్లుతోందనిఅయితే మతతత్వ బీజేపీ పార్టీ ప్రజల మధ్య విద్వేషాలు రేపి, సమాజాన్ని విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు.అలాగే, ఆవును దేశ జాతీయ జంతువుగా (నేషనల్ అనిమల్) ప్రకటించాలని దేశ ముస్లిం మత పెద్దలు కోరగా, మహమ్మద్ అలీ షబ్బీర్ దానికి సంపూర్ణ సమర్థన తెలుపుతూ మద్దతు ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ లౌకికత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తూ, భారతీయులందరూ ఒకటే. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా దేశాభివృద్ధికి పాటుపడాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

■ ఆర్డీఓ స్పష్టమైన ఆదేశాలు

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 28:** వెల్దుర్తి మండలంలోని పిఎసిఎస్ గోడౌన్‌ను గురువారం తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి శివసాయి రైస్ మిల్‌కు వద్దు నిల్వ చేయుటకు గోడౌన్ కేటాయించినట్లు తెలిపారు. అయితే ఈ గోడౌన్‌లో వెల్దుర్తి సెంటర్‌కు సంబంధించిన ధాన్యమే మాత్రమే నిల్వ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వచ్చే మూడు రోజులలో పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సెంటర్ ఇంచార్జ్‌కు ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతుల ధాన్యం ఎక్కువ రోజులు కేంద్రాల్లో నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ సూచించారు. రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరవ నర్సింగ్ రావు తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలి

■ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 28 :** వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు.గురువారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలోని గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన గిడ్డంగిని పరిశీలించారు.సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగి లో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు , భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించా రు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని, లారీలను, లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బక్రీద్ ఈద్-ఉల్-అధా



**ప్రజా జ్యోతి రేగోడు (మే 28):** బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పర్వదినం సందర్భంగా రేగోడ్ మండలం కేంద్రంలోని ఈద్ గా వద్ద రేగోడ్ మరియు వివిధ గ్రామాల మైనార్టీ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలై బలై తీసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖ శాంతులను నింపాలని ఆకాంక్షించారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే గొప్ప సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతోభక్తి భావం,విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సర్దార్ పటేల్, ఉస్మాన్ సాబ్, హామీదొద్దిన్, షాదుల్లా, ఫాజిల్, హఫీజ్, మొయిజోద్దీన్, లతీఫ్, సలీం, తాజోద్దీన్ జహంగీర్, సిరాజ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పీనరై విజయన్ ఇంటిపై ఈడీ దాడులు ఖండనీయం

■ కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి: సిపిఎం నేత శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :-** కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు పినరై విజయన్ నివాసంపై ఈడీ సోదాలు నిర్వహించడం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పినరై విజయన్‌పై ఈడీ దాడులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేరళ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పారదర్శకంగా, నిజాయితీతో అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడిపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తూ వేధింపులకు దిగుతోందని ఆరోపించారు.కేరళ రాష్ట్రాన్ని దేశంలోనే పేదరికం తక్కువగా ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో పీనరై విజయన్ కీలక పాత్ర పోషించారని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై ఎలాంటి ఆరోపణలు లేకపోయినా సిపిఎం పార్టీని బదనాం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈడీ దాడులు నిర్వహిస్తోందని అన్నారు. ప్రజలు ఇలాంటి కుట్రలను నమ్మరని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, కనుగుల రాజు, వార్డు సభ్యురాలు తాడూరి కవిత పరమేశ్వర్, కర్రోల ఎల్లయ్య, దాసరి బాలస్వామి, తాడూరి ప్రశాంత్, దాసరి మహేష్, తాడూరి భరత్ కుమార్, గుస్కా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మహిళ మృతి

**కొండపాక మే28 (ప్రజాజ్యోతి):-** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మి 40 అనే మహిళ మేకల కోసం మేత కోయడానికి చెట్టు పైకి ఎక్కింది. కొమ్మలు కోస్తున్న సమయంలో చెట్టు పైన ఉన్న విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్ షాక్ గురై కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మీ మృతి చెందడంతో గ్రామంలో విషాదం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విద్యుత్ తీగల కిందనే మొక్కలు నాటి ప్రమాదాలకు గురి చేస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం ఆరోపించారు. ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుందన్నారు.



# అన్నదాత అగ్రహిస్తే.. జగమంతా ఉపవాసమే!

■ కూలి పెంచాలని కొందరు.. వేతనాలు చాలవని మరికొందరు.. మద్దతు ధర కోసం 'కర్షకుడి' రోదనలు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** సమాజంలో ప్రతి ఒక్కరికీ తమ హక్కులు తెలుసు.. తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం కావాలని పోరాడటమూ తెలుసు. కార్మికులు జీతాలు సరిపోవడం లేదని రోడ్డెక్కుతారు, ప్రభుత్వ అధికారులు వేతనాలు పెంచాలంటూ ధర్నాలు చేస్తారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్యాకేజీలు చాలవంటూ నిరసనలు వ్యక్తం చేస్తారు. కానీ, వీరందరి కంటే మిన్నగా.. నిత్యం నిప్పుల చుట్టలాంటి ఎండలో, వణుకు పుట్టించే చలిలో తన రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నం పెట్టే రైతన్న దీన పరిస్థితి మాత్రం ఏటా దారుణంగా మారుతోంది.

**కూలీలు అలిగితే కొద్దిరోజులు.. అన్నదాత అలిగితే యావత్ ప్రపంచం కల్లోలమే!**

జీతాలు ఇవ్వడం లేదని ఉద్యోగులు విధులను, పనులను బహిష్కరిస్తే కొన్ని రంగాలు కాసేపు స్తంభించిపోవచ్చు. అంతమాత్రాన దేశం పడిపోయేదేమీ ఉండదు. కానీ, అదే అన్నదాత ఆరుగాలం శ్రమించి పంట పండించడం ఒక్క సీజన్ మానేస్తే.. యావత్ ప్రపంచం ఆకలితో కల్లోలమైపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐటీ రంగం నిలిచినా, కార్మాగారాలు మూతపడినా మనిషి బ్రతకగలడు గానీ, కర్షకుడు నాగలి పక్కనబెడితే మానవాళి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇదే నేటి నగ్నసత్యం!

**మద్దతు ధర కోసం రాస్తారోకోలా?**

ఇంతటి గొప్ప సత్యాన్ని సమాజం, పాలకులు పూర్తిగా మర్చిపోయారు. అందరి జీతాలు వాటంతట అవే పెరుగుతుంటే.. తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు చేయాల్సి రావడం ఈ దేశ దౌర్భాగ్యం. ఐకేపీ కేంద్రాల్లో నెలల తరబడి తూకం కోసం వేచి చూస్తూ, అకాల వర్షాలకు పసిడి గింజలు తడిసి ముద్దవుతుంటే గుండెలు పగిలేలా రోదించడం పాలకుల ఉదాసీనతకు అద్దం పడుతోంది.

**కూలికి ఉన్న విలువ.. కూడు పెట్టే రైతుకు లేదా?**

సమాజంలో అన్ని వర్గాల డిమాండ్లను నెరవేర్చే ప్రభుత్వాలు.. అందరికీ అన్నం పెట్టే అన్నదాత కన్నీటిని మాత్రం ఎందుకు తుడవడం లేదు? కూలీకి ఉన్న విలువ, సాఫ్ట్‌వేర్ శ్రమకు ఉన్న గుర్తింపు.. రాత్రింబవళ్లు శ్రమించే కర్షకుడికి ఎందుకు దక్కడం లేదు? కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల సాకులు పక్కనబెట్టి, తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతుకు తక్షణ భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. దేశానికి వెన్నుముక లాంటి రైతన్నను నిర్లక్ష్యం చేయడం అంటే.. యావత్ దేశ భవిష్యత్తును ఆకలి కోరల్లోకి నెట్టడమే అవుతుంది!

# ప్రతి గింజకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ధాన్యం కొనక రైతును రోడ్డెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతు కష్టం నీటిపాలు - ప్రభుత్వ వైఫల్యంపై రైతులు ఆగ్రహం
- రైతు కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 28:** వెల్దుర్తి మండల కేంద్రంలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, భారీ సంఖ్యలో రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై ధర్నా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గత 45 రోజులుగా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన వరి ధాన్యం పేరుకుపోయి ఉందని, వర్షాలు పడుతుండటంతో రైతుల కష్టం నీటిలో కలిసిపోతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పగలు రాత్రి తేడా లేకుండా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతు ధాన్యం వర్షంలో తడుస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూస్తూ కూర్చుందని, రైతుల కష్టాలు కనిపించడం లేదా అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో పాల్గొన్న రైతులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి బస్తాలు పేరుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదని, వర్షాలకు తడిసిపోతే నష్టపోయేది రైతేనని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలిచి ప్రతి గింజ కొనుగోలు చేశారని, రైతు సంక్షేమానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాయకులు గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి దురదృష్టకరమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.






# ప్రజల కష్టాలు తీర్చని వారు కాంగ్రెస్‌ను విమర్శించడమా

■ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పై తప్పుడు విమర్శలు మానుకోవాలి

**కొండపాక మే 28( ప్రజా జ్యోతి):** ప్రజల కష్టాలు పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందని బిసి జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య పేర్కొన్నాడు. గురువారం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. 10 సంవత్సరాల పాలనలో ప్రజలను అన్ని విధాలుగా నష్టానికి గురి చేసిన వారు అధికారం పోగానే ఇతర పార్టీల మీద బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలుపొందిన కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రజల కష్టాలను తీర్చాల్సింది ఉందని అలాంటిది ఏ ఒక్క సమస్యపై కూడా ప్రయత్నం చేయకుండా ఫామ్ హౌస్ లోనే ఉంటున్నాడని, వారి నాయకుడిని ప్రజల్లోకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలి కానీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అంక్షరెడ్డి , మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి లపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు . అధికారం లేక ఏమి చేయలేక గుంపులు గుంపులుగా విమర్శలు చేస్తూ ప్రశ్నించే ముందు తాము ఏం చేస్తున్నామని తమ ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించాడు. వడ్ల కొనుగోలు వేగవంతం కావడంలేదని రోడ్డుపై వచ్చిన నాయకులు తమ నాయకుడిని తీసుకువచ్చి అధికారులతో మాట్లాడి రైతుల కష్టాలను తీర్చవచ్చు కదా నన్నారు. నర్సారెడ్డి, అంక్ష రెడ్డి లను గూర్చి మాట్లాడడం సోయి తప్పినట్టుగా ఉందన్నారు. ప్రజలల్లో ఉంటూ వారి కష్టాలను తెలుసుకొని సాధ్యమైనంత గా చేదోడువాదోడుగా ఉంటూ ప్రజలకు చేతనైనంత సేవ చేస్తున్నారని తెలిపారు . పక్క నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పర్యటిస్తూ రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నారని అదే మన ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్టని వారు ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో బందారం సర్పంచ్ గంగాధర్, వెలికట్ట సర్పంచ్ మానస సురేందర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు పరశురాములు, కొండపాక మండలం మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

■ దశలవారీగా గ్రామాభివృద్ధి ■ సర్పంచ్ దుబాషి లక్ష్మీ

**దౌల్తాబాద్, మే 28 (ప్రజా జ్యోతి )** గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెట్ల నర్సంపల్లి గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా 13 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. అంతేకాకుండా మరో రూ.15 లక్షల నిధులతో అదనపు సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరంగా అవసరమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ రైతుల కోసం తన స్వంత నిధులతో రెండు చెరువులు, ఒక కుంటలో మల్లన్న సాగర్ కాలువ నీటిని నింపించినట్లు తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గాయని చెప్పారు. రైతుల సంక్షేమమే గ్రామాభివృద్ధికి మూలమని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామ పాఠశాల భవనంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అత్యవసరమని సర్పంచ్ దుబాషి లక్ష్మీ తెలిపారు. ప్రభుత్వం సహకరిస్తే చెట్ల నర్సంపల్లిని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలబెడతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.







## బక్రీద్ త్యాగం..విశ్వాసానికి ప్రతీక

**- తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**
**- మున్సిపాలిటీ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు**




**కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి) :** త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.బుధవారం బక్రీద్ పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో ముస్లిం సోదరులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఆలింగనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని ఆమె అన్నారు. బక్రీద్ పవిత్ర పండుగ అని,ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి,సౌభాగ్యాలు నింపాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎన్టీఆర్ జయంతి

**- "పోచబోయిన సురేష్ యాదవ్**



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** వనస్థలిపురం పానమా కామన్ వద్ద నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు జయంతి వేడుకల్లో పోచబోయిన సురేష్ యాదవ్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## కొత్తూరులో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ గళ్ళ రంజిత్ కుమార్**




**కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ గళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ముఖ్య కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ..తెలుగు సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఎన్టీఆర్ అన్ని పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని ఆయన కొనియాడారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదల సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్ దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు గురుకుంట గణేష్ గౌడ్,టిఎన్టియుసి మండల అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి,ఎండి నవాబ్,బుచ్చయ్య, అర్జునయ్య గౌడ్,మంగలి కృష్ణయ్య,పిట్టల బాలరాజ్ గౌడ్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముకలాంటిది

**- మీరు నిర్మిస్తున్న భవనాలే తెలంగాణ భవిష్యత్తుకు పునాది రాళ్లు**
**- ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ వేడుకలు, వార్షిక సర్వసభ్య సమావేశం గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఈ పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, సావనీర్ పుస్తకాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పురోగతిలో కీలక పాత్ర పోషించే రియల్ ఎస్టేట్ రంగానికి మద్దతునిచ్చి దానిని బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుదీర్ఘంగా 400 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతూవుంది. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ కొనసాగిస్తోందన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, ఎఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం తెలంగాణ అభివృద్ధికి వెన్నెముకలాంటిని పేర్కొంటూ, ఆధునిక సాంకేతికత, నాణ్యత ప్రమాణాలు, పర్యావరణ హిత నిర్మాణాలపై బిల్డర్లు దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే స్థిరమైన, స్మార్ట్ అర్బన్ డెవలప్‌మెంట్ పై దృష్టి పెట్టాలని కోరారు. హైదరాబాద్‌ను రాబోయే పదేళ్లలో ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మా ప్రభుత్వ లక్ష్యం కేవలం చరిత్ర సృష్టించడమే కాదు, కాలంతో పాటు దానిని మార్చడం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు మేము ఒక సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నాము అని అన్నారు. మీకు ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను. నావంతు సహాయ సహకారాలు ఎల్లపుడు మీకు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు డా. సత్యం శ్రీరంగం, నర్రా నాగేశ్వర రావు, నారెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ పూర్వ అధ్యక్షుడు హరి బాబు, తెలంగాణ అధ్యక్షుడు కె. శ్రీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ ఆర్. వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కాళి ప్రసాద్, గోపాల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఎం. ప్రేమ కుమార్, టీబీఎఫ్ అధ్యక్ష్యుడు సి.ప్రభాకర్ రావు, నారెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ వడ్డేపల్లి రంగ రావు, వైస్ చైర్మన్ బి. లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడు కోటేశ్వర రావు, సలహాదారులు, నారెడ్కో జనరల్ సెక్రటరీ కె.వి. ప్రసాద రావు, ట్రెజరర్ సిహెచ్. రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు వేలు వోలు శ్రీనివాస రావు, పెద్ద ఎత్తున బిల్డర్స్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐనాపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ మే 28 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో సుమారు 500 సంవత్సరాల క్రితం నిర్మించబడిన పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కె. రజిత భాస్కర్ గౌడ్ విజ్ఞప్తి మేరకు ఆలయ పునర్నిర్మాణ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు త్వరలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా సర్పంచ్ కె. రజిత భాస్కర్ గౌడ్ కోరిక మేరకు, అలాగే పూలే అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఎమ్మెల్యే గారు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మినీ ఫంక్షన్ హాల్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్,గ్రామ సర్పంచ్ కె.రజిత భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ నల్ల మానస సాయిలు, పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. జాఫార్, ఈడిగి ఆశన్న గౌడ్, బహుజన ఉద్యమ కారుడు మాదిగ మల్లన్న, ఈడిగి వెంకటేష్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు,యువజన సంఘం సభ్యులు, పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు

**- ఈద్గా వద్దకు భారీగా తరలి వచ్చిన ముస్లింలు - ప్రత్యేక ప్రార్థనలో తాండూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ వీఫ్**




**తాండూరు మే 28 ప్రజాజ్యోతి :** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండగ వేడుకలు తాండూరులో ఘనంగా జరిగాయి. పట్టణ శివారు చెన్గేష్ పూర్ రోడ్డుమార్గంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అన్నారు. గురువారం రోజు తాండూరు మండలం ఖంజాపూర్, చెన్గేష్ పూర్ రోడ్డు మార్గంలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, బాలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, బిఆర్ఎస్ నాయకులు శ్రీశైల్ రెడ్డి, శుభ ప్రద్ పటేల్, పలువురు ముస్లిం పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అప్రమత్తమైన యంత్రాంగం

- తడిసిన 120 మెట్రిక్ టన్నుల ధాన్యం వేగంగా మిల్లులకు తరలింపు
- యంత్రాంగాన్ని సమన్వయం చేసి పరిస్థితిని చక్కబెట్టిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మే 28(ప్రజా జ్యోతి):** యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపడుతోంది. ఇటీవల కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో తక్షణమే సమన్వయం చేసి పరిస్థితిని అదుపు లోకి తీసుకువచ్చారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన వర్షాల కారణంగా సుమారు 3,000 బ్యాగులు, 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు గుర్తించారు. వెంటనే కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో పాటు పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తడిసిన ధాన్యంపై అత్యవసర చర్యలు రైతులకు నష్టం కలగకుండా అదనపు లారీలు, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించారు. నిన్న ఒక్క రోజులోనే 120 మెట్రిక్ టన్నుల ధాన్యం విజయవంతంగా మిల్లులకు చేరవేశారు. పరిగి మండలం సుల్తాన్‌పూర్, బాలంపేట్, దౌల్తాబాద్, మోమిన్‌పేట్, కుల్కచర్ల మండలాల పరిధిలోని పలు పిపిసి కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని సంచుల్లో నింపి తక్షణమే మిల్లులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా : రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు ప్రక్రియలను వేగవంతం చేయడంతో పాటు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రైతులకు పూర్తి సహకారం అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## ఈద్-ఉల్-అధా సౌభ్రాతృత్వానికి ప్రతీక

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**





**బోయిన్‌పల్లి, మే 28(ప్రజా జ్యోతి) :** బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని "ఈద్గా జామియా మజీద్ హుసేని" వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన బృందంతో కలిసి ఈద్గా ప్రాంగణానికి చేరుకుని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అలై-బలై కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో ఆత్మీయంగా కలిసిమెలిసి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, దానం, ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందిస్తూ పరస్పర గౌరవ భావనతో అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం బక్రీద్ పండుగ ప్రధాన సందేశమని తెలిపారు. ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్ ప్రజలంతా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని కోరుతూ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## త్యాగం,సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక బక్రీద్




**- ఇములు నర్వ ఉపసర్పంచ్ ఎస్ డి.సిరాజ్**
**- హాజరైన కొత్తూరు సిఐ నరసయ్య**
**- ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు**

**కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి) :** బక్రీద్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని త్యాగానికి, సహనానికి,పేదలను ఆదుకునే గుణానికి, సమానత్వానికి గుర్తు అని ఇములు నర్వ ఉపసర్పంచ్ ఎస్ డి.సిరాజ్ అన్నారు. కొత్తూరు మండలంలోని జెపి దర్గా ఈద్గా వద్ద ఉపసర్పంచ్ ఎస్ డి.సిరాజ్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సిఐ నర్సయ్యను కలిసిన ముస్లింలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌డి సిరాజ్ మాట్లాడుతూ.. త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని, ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు ఉపసర్పంచ్ సిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ నాయక్,శ్రీరాముల యాదవ్,లింగం నాయక్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌ను మీ సేవకు ఇచ్చేది లేదు

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** చైతన్యపురి డివిజన్ వికాస్‌నగర్, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీల్లోని మీసేవ భవనం, కమ్యూనిటీ హాల్ వినియోగ మార్పులపై కాలనీవాసుల ఆందోళన నేపథ్యంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందించారు. కాలనీవాసులతో కలిసి స్థలాన్ని సందర్శించిన ఆయన, దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌ను మీసేవ కార్యాలయానికి కేటాయించబోమని స్పష్టం చేస్తూ అధికారులతో మాట్లాడి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి న్యూ దిల్సుఖ్నగర్ కాలనీవాసులు సుస్మిత రోజా పద్మిని భవాని నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ వికాస్ నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ శోభారాణి పవన్ సంతోష్ తులసి కృష్ణ గట్టు శ్రీను రమణారెడ్డి జలంధర్ కిరణ్ నరేష్ శ్రీధర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోమలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ మే 28 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో దోమ సర్పంచ్ శివ కుమార్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వాసానికి త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**దోమ మే 28 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లీం సోదరులకు మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ..ప్రేమ కు విశ్వాసానికి త్యాగానికి ప్రతీక గా ముస్లీం లు ఈ బక్రీద్ పండుగ ను జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, రాఘవేందర్ రెడ్డి,ఎర్ర సారంగి,సండి క్రిష్ణయ్య,గట్టు శంకర్,ఎర్ర ఇస్వయ్య మరియు బంక శ్రీనివాస్,గ్రామంలోని ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## సోదరభావానికి ప్రతీకగా బక్రీద్ - ఎమ్మెల్యే టీఆర్ఆర్

**బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



**పరిగి, మే 28 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... బక్రీద్ పండుగ ముస్లిం సోదరులకు ఎంతో విశిష్టమైనదని తెలిపారు. ఖురాన్ బోధించిన మార్గంలో పేద ప్రజలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, సేవా దృక్పథం పెంపొందాలని ఆకాంక్షించారు.



## శ్రీ నల్ల పోచమ్మ దేవత మహోత్సవంలో పోచాబోయిన జగదీష్ యాదవ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ వర్ధా నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ నల్ల పోచమ్మ దేవత ద్వితీయ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పోచాబోయిన జగదీష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భీమ్ నాయక్, శ్రీశైలం యాదవ్, రాజు యాదవ్, నర్సింగ్ యాదవ్, సైదులు, నరేష్ యాదవ్, లక్ష్మారెడ్డి, చిన్న యాదవ్, యువరాజ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

- త్యాగం, దానగుణానికి ప్రతీకగా ప్రత్యేక ప్రార్థనలు

రాయికల్, మే 28 (ప్రజా జ్యోతి)
త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను రాయికల్ పట్టణంలోని ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, హజ్రత్





ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకున్నారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవులలో త్యాగనిరతిని పెంపొందించడమే బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అన్ని గుణాలలో దానగుణమే శ్రేష్ఠమని హజ్రత్ ఇబ్రహీం తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సకల మానవాళికి ఆదర్శప్రాయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ నయీమ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముబీన్, ఈద్గా అధ్యక్షులు మజీద్ ఆలం, అబ్దుల్ నబీ, ముస్తాక్ అహ్మద్, ముజాఫర్, సయ్యద్ రసూల్, సోహెల్ మన్సూర్, ఫయాజ్ అలీ, రషీద్, మసీదుల ఇమాములు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

రాయికల్, మే 28 (ప్రజా జ్యోతి)
అల్లీపూర్ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు గురువారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అల్లీపూర్ పద్మశాలి సంఘం కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యను పరిశీలించి సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలే చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ మోర వెంకటేష్, సంఘ అధ్యక్షులు వేముల సతీష్, ఉపాధ్యక్షులు సిరిపురం నందు, మల్లేశం, కార్యదర్శి మోర శివ, అలాగే నామాని లక్ష్మీ నరసయ్య, అనుమల్ల రాజ్‌కుమార్, నామని శేఖర్, అనుమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి,సోదరభావానికి ప్రతీక బక్రీద్ పండుగ

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,మే 28,ప్రజాజ్యోతి:
శాంతి,సోదరభావానికి,త్యాగానికి,భక్తికి ప్రతీక బక్రీద్ పండుగ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు,ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) వేడుకలు కరీంనగర్ నగరంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా నగరంలోని రేకుర్తి ప్రధాన ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొన్నారు.మత పెద్దలు,ఈద్గా కమిటీ సభ్యులు సీపీ కి ఘన స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం ఆయన ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం, కరుణాభావాలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.నగరంలో బక్రీద్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ,రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పోలీసుల వాహనాల తనిఖీలు

కరీంనగర్ క్రైం,మే 28,ప్రజాజ్యోతి:
బక్రీద్ పండుగ పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం రాత్రి పోలీసులు ముమ్మర నాఖాబంది నిర్వహించారు.నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన వాహనాల తనిఖీలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 1,479 వాహనాలను తనిఖీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి,వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నంబర్ ప్లేట్లు సరిగా లేని 60 వాహనాలను గుర్తించినట్లు తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై 115 చలానాలు విధించారు.పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసుల తనిఖీలకు సహకరించాలని సీపీ ఆలం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు,



# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం..

- 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మే 28( ప్రజాజ్యోతి )
అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళ్లు, నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం



వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసివేశామని పేర్కొన్నారు. మిగిలినకేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ బడి, సరికొత్త ఒరవడి,

- ఆహ్లాదకరమైన వాతావరణం, ఆకట్టుకుంటున్న అందమైన చిత్రాలు,
- పాఠశాలకు రాష్ట్ర స్థాయి విద్యా శాఖ పురస్కారం,
- ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి పనితీరు, ఉపాధ్యాయుల కృషిపై హర్షం,





ఎండపల్లి మే 28, ప్రజా జ్యోతి
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా డిజిటల్ బోధన, ఆంగ్ల మాధ్యమం అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ బడులు సత్తా చాటుతున్నాయి. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల




ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ప్రత్యేక చొరవ, ఉపాధ్యాయ బృందం పటిష్ట కృషి, గ్రామస్థులను చైతన్యపరిచి, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కార్పొరేట్ కు దీటుగా నాణ్యమైన బోధన అందించి తమ పిల్లల బాధ్యతను, తమ తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ, అనుకున్నది సజావుగా, పాఠశాలలో అనేక మార్పులు చేపట్టి, సరికొత్త ఒరవడిని సృష్టించారు, గా నాణ్యమైన బోధనతో,రంగు రంగుల దుస్తులతో, విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా మించి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడడం చూస్తే ఆ పాఠశాల ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు, ఆహ్లాదకరమైన వాతావరణం, తరగతి గదిలో ఉపాధ్యాయులు ఆలోచనతో ప్రతి విద్యార్థి అన్ని అంశాలపై పట్టు సాధించే ఆవశ్యకత లభించింది , గ్రామీణ ప్రాథమిక విద్యార్థుల భవిష్యత్తు ,పాఠశాల తరగతి గదిలోని రూపొందించుకుంటుందని ఉపాధ్యాయులు నిరూపిస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలో సర్కారు బడికి మేము పంపము అన్న ఒకప్పటి తల్లి తండ్రులు నోటి నుండి అదే బడి బాగుంది అనేంతగా, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి పనితీరు, ఉపాధ్యాయ బృందం కృషి, దాతల సహకారం గ్రామస్తుల ప్రోత్సాహం తో ప్రభుత్వ విద్య పై నమ్మకం కలిగించారు, ఈ నాడు ఆ పాఠశాలకు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టింది, ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ,విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా సమావేశం ఏర్పాటు చేస్తూ, వారి నుండి సలహాలు స్వీకరిస్తూ, చదువులో విద్యార్థుల ప్రమాణ స్థాయిని తెలుసుకొని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టి ఆకట్టుకునే చిత్రాలు,
పాఠశాల ఆవరణలోకి అడుగుపెట్టగానే ఆకట్టుకునేలా గోడలపై తరగతి గదుల్లో అందంగా చిత్రాలు బొమ్మలు వేశారు, వీటి ద్వారా విద్యార్థులు నేర్చుకునే ప్రతి అంశాన్ని మర్చిపోలేరు, అలాగే పాఠశాల ఆవరణలోకి అడుగుపెట్టగానే ఆహ్లాద కరమైన వాతావరణం అందరినీ కట్టిపడేస్తుంది, ప్రస్తుతం సమీప గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుకునేందుకు వస్తున్నారు,
తరగతుల వారిగా డిజిటల్ బోధన,
ప్రతిరోజు ఒక తరగతికి సమయానికి కేటాయించి సిలబస్ లో రూపు దిద్దుకున్న అంశాలను, ప్రొజెక్టర్ సహాయంతో విద్యార్థులకు డిజిటల్ బోధన అంశాలను చూపిస్తారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిజిటల్ బోధనకు ఉపాధ్యాయులు శ్రీకారం పెట్టారు కూడా ఈ విధంగా విద్య అందిస్తారా అని పలువురు, విద్యార్థుల తల్లిదండ్రులు అంతర్జాల సమూహ వేదికల్లో తమ భావాలను వ్యక్త పరుస్తూ,ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు,
విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషి,ప్రధానోపాధ్యాయులు, చందూరి రాజిరెడ్డి,
ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధచూపించి అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నాం, గ్రామస్తుల ప్రోత్సాహం దాతల సహకారంతో, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రత్యేకత సంతరించుకొని అందరి మన్ననలు పొందే స్థాయికి పాఠశాల ఎదగడంలో గ్రామస్తుల కృషి సహకారం మర్చిపోలేనిది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఇస్తున్న ప్రోత్సాహంతో పాఠశాల అభ్యున్నతికి మరింతగా కృషి చేస్తాం,

## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత ఎన్‌టీఆర్

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, మే 28 (ప్రజాజ్యోతి):
తెలుగు జాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్‌టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్, రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్‌టీఆర్ అని, ఆయన సేవలను మరిచిపోరన్నారు. టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ అందే భాస్కరాచారి, బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, శంకర్ లాల్, పుప్పాల తిరుపతి, వేల్పుల గట్టయ్య, పెగడ శ్రీనివాసు, ఆకుల రాజబాబు, కాయితి



సమ్మన్న, గొబ్బూరి వంశీ, కొత్త బాలయ్య, బడికల శ్రీనివాస్, మంతిని లక్ష్మణ్, జంజర్ల శేఖర్, దాసరి ధర్మేందర్, కాసు సమ్మన్న, గంధం అంజిబాబు లు పాల్గొన్నారు.




## ఘనంగా బక్రీద్ వేడుకలు

గంభీరావుపేట మే 28 ( ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా గురువారం ఈద్గాలో బక్రీద్ పండుగ పురసరించుకొని, ముస్లిం సహోదరులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వక్ఫు బోర్డు చైర్మన్ హజ్మత్ హుస్సేన్ పాల్గొని ప్రత్యేక ప్రార్థన లు చేశారు. రాష్ట్ర మైనారిటీ వాక్ఫు బోర్డు చైర్మన్ మాట్లాడుతూ,
.మతం కన్నా మానవత్వం మిన్న అని, బక్రీద్ పండుగ అంటే త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని, అజ్మతుల్లా హుస్సేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు నాయకులు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మత్తుకు బానిసలొద్దు..!

- డ్రగ్స్ రహిత సమాజంకై పాటుపాడుదాం
- యువత మేల్కొంటేనే భవిష్యత్తు
- డ్రగ్స్ నిర్మూలణ కోసం
- తైక్వాండో బాలికల వినూత్న ప్రచారం

కోనరావుపేట, మే.28(ప్రజాజ్యోతి)
మత్తు పదార్థాలకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించుటకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును చేతులారా చేజార్చుకుంటున్నారు. ఆ మత్తులో అసాంఘిక







కార్యక్రమాలకు పాల్పడుతూ, తల్లిదండ్రులకు సమాజానికి భారంగా తయారవుతున్నారు. పోలీస్ యంత్రాంగం,అధికారులు,పాలకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రచారాలు, కార్యక్రమాలు నిర్వహించిన యువత మాత్రం మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. మత్తులో చేసిన పనులకు జైలు జీవితాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి సమయంలో పోలీసులు,అధికారులు చేస్తున్న డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో తమ వంతుగా తైక్వాండో బాలికలు తోడ్పాటు అందిస్తున్నారు. కోనరావుపేట మండల సన్రైస్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో బాలికలు డ్రగ్స్, మత్తుపదార్థాల కలిగి అనర్థాలపై డ్రాయింగ్ వేసి, తైక్వాండో స్టైలులో ప్రచారానికి తెరలేపారు. కిక్స్, స్ట్రెచింగ్, బ్యాలెన్సింగ్ పద్ధతుల్లో బాలికలు పోస్టర్లు పట్టుకొని ప్రచారం చేస్తున్నారు. బాలికలు తయారుచేసిన పోస్టర్లలో డ్రగ్స్ వద్దని చెప్పు.. యువత మేలుకో డ్రగ్స్ ను వదులుకో.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం.. పొగ తాగుట హానికరం లాంటి అర్థాలు వచ్చే విధంగా బొమ్మలు గీశారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువకులు మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటికి అలవాటు పడకుండా ఉండాలంటే టైక్వాండో నేర్చుకోవడం ద్వారా అలాంటి చెడు వేసినాలకు దూరంగా ఉండడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా డ్రగ్స్ పై అధికారులు చేస్తున్న ప్రచారంలో తమ వంతు సాయంగా ఈ వినూత్న ప్రచారం చేస్తున్నామన్నారు. మా ప్రచారంతో ఒక్కరు మత్తుపదార్థాలు వీడి, గౌరవంగా జీవిస్తే చాలు అన్నారు. అంతేకాకుండా యువకులు చెడిపోకుండా ఉండేందుకు ప్రధానంగా తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ఆటలతో అలవాట్లు మారుతాయి శ్రీనివాస్, తైక్వాండో కోచ్ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉండాలంటే ఆటలు ఎంతో దోహదపడతాయి. ఆటలపై శ్రద్ధ ఉన్నప్పుడు ఈ మత్తు పదార్థాల అలవాటు దరిదాపుల్లోకి రాకుండా ఉంటాయి. పలు గ్రామాల్లో సమ్మర్ క్యాంపు ల ద్వారా తైక్వాండో నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు యువకులను పంపిస్తే ఈ మత్తు పదార్థాల దూరంగా ఉంటారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పాటుపడదాం.

## ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

..ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి;
స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణం ప్రగతినగర్ లో గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, ఎన్టీఆర్ అభిమాని సంఘం నాయకులు ఉప్పు రాజు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, కౌన్సిలర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

ముస్తాబాద్, మే 28 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్కా ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. మండలానికి గురువారం రోజు నాలుగు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడంతో సుమారు లక్షా యాభై వేల రూపాయల మేర లబ్ధిదారులకు సహాయం అందిందన్నారు.
ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, అన్నం శ్రీధర్, మిడిదొడ్డి భాను, రంజాని నరేష్, తలారి నర్సయ్య, శీల ప్రశాంత్, గోవర్ధన్ నాయక్, మామిడ్ల అంజయ్య, పుల్లూరి రవి, బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన 120 మెట్రిక్ టన్నుల వడ్లను పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలింపు

### యంత్రాంగాన్ని సమన్వయం చేసి పరిస్థితిని చక్కబెట్టిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, మే 28(ప్రజా జ్యోతి): యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు చేపడుతోంది. ఇటీవల కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో తక్షణమే సమన్వయం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన వర్షాల కారణంగా సుమారు 3,000 బ్యాగులు, 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు గుర్తించారు. వెంటనే కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో పాటు పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో



పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తడిసిన ధాన్యంపై అత్యవసర చర్యలు రైతులకు నష్టం కలగకుండా అదనపు లారీలు, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించారు. నిన్న ఒక్క రోజులోనే 120 మెట్రిక్ టన్నుల ధాన్యం విజయవంతంగా మిల్లులకు చేరవేశారు. పరిగి మండలం సుల్తాన్‌పూర్, బాలంపేట్, దౌల్తాబాద్, మోమిన్‌పేట్, కుల్కచర్ల మండలాల పరిధిలోని పలు పిపిసి కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని సంచుల్లో నింపి తక్షణమే మిల్లులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా : రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు ప్రక్రియలను వేగవంతం చేయడంతో పాటు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రైతులకు పూర్తి సహకారం అందిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## రోస్టర్ విధానం తో మాల నిరుద్యోగులకు, ఉద్యోగులకు తీవ్ర నష్టం

### సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని హరీష్ రావుకు వినతి

రంగారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి):
రోస్టర్ విధానం తో మాల నిరుద్యోగులకు, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్



(బాలన్న) నేతృత్వంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా జనాభా కలిగిన " మాల సమాజానికి" కాంగ్రెస్ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని హరీష్ రావుకు వివరించారు. మాల సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని రోస్టర్ విధానాన్ని వెంటనే మార్చాలని ,ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఎస్సీలలోని 59 కులాలకు సామాన్య న్యాయం చేయాలని కోరారు. మాల కార్పొరేషన్ ఏర్పాటు కు కృషి చేయాలని, తాము చేస్తున్న ధర్మపోరాటానికి తమకు పూర్తి మద్దతు తెలపాలని వారు హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మాల కార్పొరేషన్ సాధించేవరకు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ తెలంగాణలోని మాల సమాజాన్ని చైతన్యవంతం చేసి తెలంగాణలోని ప్రతి మాలపల్లెకు ఉద్యమాన్ని నిర్వహిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల మాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ భవన్ ఏర్పాటు చేయాలని డిసీకి వినతి

రంగారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి)
మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ కాలనీ లో సీనియర్ సిటిజన్ భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర



కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్బి నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ఈ ఈ కార్తీక్ లను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా శ్రీకృష్ణ నగర్ కాలనీలో నూతన సీనియర్ సిటిజన్స్ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. డిసి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం కాలనీ వాసులు డి సి కి జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సత్కరించిచారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముప్పిడి లింగా స్వామి గౌడ్, శ్రీ కృష్ణా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, తిరుపతయ్య, యాదయ్య, శాంతమ్మ, నరసింహా యాదవ్, నర్సింగ్ యాదవ్, జంగయ్య యాదవ్, రవి, యాదయ్య గౌడ్, దోతీ రాజు, ముత్యాలు, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మికి స్మార్ట్ కార్డులు

- ఉచిత బస్సు ప్రయాణంలో కొత్త విధానం
- మహిళల ఫ్రీ బస్ జర్నీకి డిజిటల్ గుర్తింపు
- ఆధార్‌కు బదులుగా ప్రత్యేక స్మార్ట్ కార్డులు
- దుర్వినియోగానికి చెక్ పెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు
- జూన్ 2 నుంచి ప్రయోగాత్మకంగా కార్డుల పంపిణీ
- మహిళల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనున్న కొత్త వ్యవస్థ




**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న "మహాలక్ష్మి" పథకం ప్రత్యేకంగా నిలిచింది. ప్రారంభంలో ఈ పథకంపై అనేక విమర్శలు వచ్చినప్పటికీ ప్రస్తుతం పల్లెలు-పట్టణాలు అనే తేడా లేకుండా లక్షలాది మంది మహిళలు దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారు. అయితే ఈ పథకాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు దుర్వినియోగానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. జూన్ 2న మహిళలకు ప్రత్యేక స్మార్ట్ కార్డుల జారీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయని ఆర్టీసీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.**

ప్రజా జ్యోతి / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న "మహాలక్ష్మి" పథకం రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతోంది. ప్రారంభంలో రాజకీయ



విమర్శలు, ఆర్థిక భారం, ఆర్టీసీపై ప్రభావం వంటి అనేక చర్చలు జరిగినప్పటికీ... ప్రస్తుతం పల్లె నుంచి పట్టణం వరకు లక్షలాది మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగినులు, విద్యార్థినులు, కూలీ మహిళలు, చిన్న వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఈ పథకం పెద్ద ఊరటనిచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇప్పుడు ఈ పథకంలో కీలక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. మహిళల ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో "మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు" ప్రవేశపెట్టేందుకు ఆర్టీసీ అధికారులు కసరత్తు ప్రారంభించారు. జూన్ 2 నుంచి ప్రయోగాత్మకంగా ఈ కార్డుల పంపిణీ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని ఆర్టీసీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మహిళలు ఆధార్ కార్డు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నకిలీ ఆధార్ కార్డులు ఉపయోగించి ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు కూడా ఈ పథకాన్ని వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల ఆర్టీసీకి భారీ స్థాయిలో ఆదాయ నష్టం జరుగుతోందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే విధంగా ప్రత్యేక డిజిటల్ వ్యవస్థ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొత్తగా ఇవ్వనున్న స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు తరహాలో చిప్‌తో రూపొందించనున్నారు. కార్డులో మహిళ ఫొటో, పూర్తి వివరాలు, క్యూఆర్ కోడ్, ప్రత్యేక గుర్తింపు సంఖ్య వంటి సమాచారం ఉండనుంది. ముందుగా ఆధార్ వివరాలు, ఫొటో సేకరించి డిజిటల్ డేటాబేస్‌తో అనుసంధానం చేసిన తర్వాత వ్యక్తిగత కార్డులు జారీ చేయనున్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఉచిత ప్రయాణం కోసం ఆధార్ కార్డు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బస్సులో స్మార్ట్ కార్డు చూపిస్తే సరిపోతుంది. భవిష్యత్తులో ఈ కార్డులను డిజిటల్ వెరిఫికేషన్ సిస్టమ్‌తో అనుసంధానం చేసే అవకాశాలపై కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తొలిదశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని ఎంపిక చేసి అక్కడ ప్రయోగాత్మకంగా కార్డుల జారీ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అనంతరం దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేక కార్డు జారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, కేంద్రాల వివరాలను టీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ఆర్టీసీ అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ప్రతి రోజు సగటున 35 లక్షల నుంచి 40 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నట్లు ఆర్టీసీ వర్గాల అంచనా. నెలకు ఈ సంఖ్య సుమారు 10 కోట్లకు పైగా ప్రయాణాలకు చేరుకుంటోంది. పథకం ప్రారంభమైన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు, రోజువారీ కూలీలు, ఉద్యోగినులు, విద్యార్థినులు, చిన్న వ్యాపారులు ఈ పథకాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నట్లు సమాచారం. ఆర్టీసీ అంచనాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఉచిత ప్రయాణాలపై ప్రభుత్వం ప్రతి నెల వందల కోట్ల రూపాయలను రీయింబర్స్‌మెంట్ రూపంలో చెల్లిస్తోంది. ఈ పథకం తెలంగాణలో మహిళల రవాణా ఖర్చును గణనీయంగా తగ్గించడంతో పాటు వారి సంచార స్వేచ్ఛను కూడా పెంచిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంత మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్యం, మార్కెట్లు, వ్యాపార అవసరాల కోసం పట్టణాలకు వెళ్లేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని అధికారులు చెబుతున్నారు. కుటుంబాలపై రవాణా ఖర్చు భారం తగ్గడంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా ఇది దోహదపడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంక్షేమ పథకాల అమలులో సాంకేతికతను వినియోగిస్తూ పారదర్శకత పెంచడం, నిజమైన లబ్ధిదారులకు సేవలు అందించడం, ఆర్టీసీ ఆదాయ నష్టాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మహిళలకు ఇబ్బందులు లేకుండా, మరింత వేగవంతమైన సేవలు అందించే దిశగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు కీలక అడుగుగా మారనున్నాయని అధికారులు భావిస్తున్నారు.

## హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

మొదటిపేజీ తరువాయి..

తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. "ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. "దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది.

## సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి: సిపి సుమతి

రంగారెడ్డి మే 12 (ప్రజా జ్యోతి)
సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి అన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా సరూర్ నగర్ కట్ట మీద ఉన్న ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తును పరిశీలించారు.ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర



అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు

రంగారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103 వ జయంతి మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ హుడా కాలనీలో ఆకారం విజయేందర్ , రమేష్ బాబు, సుంకరి సతయ్య గౌడ్ ల



అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు స్వాతి చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు, పాదాచారులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బోడు నర్సి యాదవ్ ,నాగేంద్రరావు ,ప్రేమ్, ఎంవీ రావు లు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ దేశానికే తలమానికం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రధాని మోదీ కెన్ - బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం, ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967